18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 25 అక్టోబర్ 2024 | పేజీలు 10

## పరిశ్రమల భద్రత ఉన్నత స్థాయి కమిటీ చైర్ పర్సన్‌తో సమావేశమైన కలెక్టర్లు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** పరిశ్రమల భద్రత ఉన్నత స్థాయి కమిటీ చైర్ పర్సన్ వసుధ మిశ్రా ఐఏఎస్(రిటైర్డ్) అధ్యక్షతన స్పెషల్ సిఎస్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనంత రాము, సెక్రెటరీ కార్మిక శాఖ, ఫ్యాక్టరీలు బాయిలర్స్ ఐఎంఎస్ ఎం.ఎం.నాయక్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీధర్, డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీలు, బాయిలర్స్ అధికారులు, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జెసి శుభం బన్సల్, పరిశ్రమల శాఖ, ఫ్యాక్టరీల శాఖ, కార్మిక శాఖ అధికారులు, పలు పరిశ్రమల ప్రతినిధులు, ఐఐటీ ప్రొఫెసర్స్, సబ్జెక్ట్ నిపుణులు హాజరయ్యారు.




### రాబోయే కాలం
## డిజిటల్ టెక్నాలజీదే



జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి: విసి ఉమ

మహిళలు పురుషులకు ఏమాత్రం తీసిపోరు డాక్టర్ కియోంగ్ కో

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాబోయే కాలంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరింతగా అభివృద్ధి చెంది టెక్నాలజీదే ప్రముఖపాత్ర వహిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో గురువారం ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు, ఎన్జీవోలకు ఆధునిక సాంకేతిక డిజిటల్ టెక్నాలజీపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనీ, ప్రభుత్వం స్టార్ట్ అప్ పరిశ్రమలకు అన్ని విధాలుగా చేయూతనిస్తోందనీ, రానున్న కాలమంతా డిజిటల్ టెక్నాలజీ దే... డిజిటల్ ప్లాట్ ఫామ్

మిగతా 2లో

### పాలకుల ఉదాసీన వైఖరితో కర్షకుల
# కరెంటు కష్టాలు తీరేదెప్పుడో..?

ప్రారంభించారు చేతులు దులుపుకున్నారు

132/33 కెవి ఉప కేంద్రాన్ని రెండు 33/11 కెవి సబ్‌స్టేషన్లకు పరిమితం చేశారు

వి.కోట,బైరెడ్డిపల్లి మండలాల వ్యాప్తంగా ఎప్పుడు సరఫరా మొదలెడతారో?

నాణ్యమైన విద్యుత్ కోసం రైతులు ఎదురుచూపు

ట్రాన్స్‌కో శాఖ ఉన్నతాధికారుల మొద్దు నిద్ర

పట్టించుకోని ప్రభుత్వం



**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని తోటకనుమ గ్రామం వద్ద నెలకొల్పిన కొత్త సబ్ స్టేషన్‌ను రైతులకు అందుబాటులోకి తీసుకురావడంలో పాలకులు తీవ్ర వైఫల్యం చెందారు. రెండు మండలాల రైతుల ఆశలపై ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు నీళ్ల చల్లారు. నాణ్యమైన విద్యుత్ కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న రైతుల కు నిరాశ తప్పడం లేదు. 132/33 కేవీ సబ్‌స్టేషన్ పూర్తిస్థాయిలో అందు బాటులో ఉండి రైతులకు ప్రయోజనం లేకుండా పోతోంది. ప్రారంభానికి సిద్ధమై నెలలు గడిచింది. ఇటీవల పత్రిక కథనాలతో ట్రాన్స్కో అధికారుల్లో చలనం వచ్చింది. 132/33కెవి సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. వి.కోట, బైరెడ్డిపల్లి మండలాలకు విద్యుత్‌సరఫరా చేయాల్సి ఉంది. రెండు మండ లాల పరిధిలో 12 పన్నెండు చిన్న సబ్ స్టేషన్లు ఉన్నాయి. అయితే వి.కోట మండలంలోని కస్తూరినగరం, దొమ్మిరిమిట్ట 33/11కెవి సబ్‌స్టేషన్లకే విద్యుత్ సరఫరా పరిమితం చేశారు. తూతూ మంత్రంగా ప్రారంభించి చేతులు దులుపుకున్నారు. ఈ సబ్‌స్టేషన్ల పరిధిలోని రైతులకు, గృహాలకు నాణ్యమైన విద్యుత్ అందుతోంది. వి.కోట మండలంలో ఏడు 33/11కెవి సబ్‌స్టేషన్లు, బైరెడ్డిపల్లి మండలంలో ఐదు సబ్‌స్టేషన్లకు ఉన్నాయి. వీటికి కొత్తగా నెలకొల్పిన 132/33 కెవి ఉపకేంద్రం ద్వారానే విద్యుత్ సరఫరా చేయాల్సి ఉంది. అయితే అధికారులు రెండు 33/11 కెవి సబ్‌స్టేషన్లకు సరఫర అందించి చేతులు దులుపుకోవడంపై రైతులు మండిపడుతున్నారు. అసలు సబ్‌స్టేషన్ ద్వారా నాణ్యమైన విద్యుత్ రైతులకు అందించాలన్న చిత్తశుద్ధి పాలకులకు, ట్రాన్స్‌కో ఉన్నతాధికారులకు ఉందా? లేదా? అంటూ నిలదీస్తున్నారు. ఇంకెన్నాళ్లు? ఎదురు

మిగతా 2లో

## రుయాలో మెరుగైన వైద్య సదుపాయాలకు చర్యలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి టి కృష్ణ బాబు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రుయా ఆస్పత్రిలో మరింత మెరుగైన వైద్య సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటా మని, వైద్యులు ఆస్పత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు బాధ్యతగా అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ బాబు పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక రుయా ఆస్పత్రి నందు వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సిఎస్ ఆకస్మిక తనిఖీ నిర్వహించగా వీరివెంట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులు ఉన్నారు. ముందుగా స్పెషల్ సిఎస్ ని పలువురు పారిశుద్ధ్య కార్మికులు కలిసి వారికి సక్రమంగా ఏజెన్సీ నుండి వేతనాల రావడంలేదని తెలుపగా సత్వర చర్యలకు ఆదేశించారు. ముందుగా అత్యవసర కేసుల రిజి స్ట్రేషన్ విభాగాన్ని, ఎక్స్‌రే యూనిట్‌ను పరిశీలించి రోజు వారీగా ఎంతమంది చికిత్సకు వస్తు న్నారని ఆరా తీశారు. అనంతరం ఎమర్జెన్సీ వార్డును తనిఖీ చేసి అందు తున్న సేవలను చికిత్స పొందుతున్న రోగులను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అధికారులు వివరిస్తూ క్యాజు వాలిటీ వార్డు భవనం సరిపోవడంలే దన్నారు. ఆపరేషన్ థియేటర్‌లో జరు గుతున్న సర్జరీల వివరాలను, ఆస్పత్రి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకు న్నారు. సర్జికల్ ఇంప్లాంట్స్ అత్యవసర మందులు ఉన్నాయా లేదా అని సర్జికల్ మెటీరియల్




మిగతా 2లో

### వి.కోట పోలీస్ స్టేషన్‌ను
## తనిఖీ చేసిన ఎస్పీ మణికంఠ

వి.కోట సూర్య దినపత్రిక విలేఖరి పై దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేస్తామని హామీ ఇచ్చారు



వివరాలు 4లో



## యుటిఎఫ్ స్వర్ణోత్సవాలకు సిద్ధం కండి

**యాదమరి, మేజర్‌న్యూస్:** యుటిఎఫ్ స్వర్ణోత్సవాలకు సిద్ధం కండి అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రమణ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో యుటిఎఫ్ స్వర్ణోత్స వాల సందర్భంగా ఉపాధ్యాయ బృందంతో కలిసి పథకావిష్కరణను చేశారు. రాష్ట్ర కార్యదర్శి రమణ మాట్లాడుతూ 1974లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకోసం, విద్యా విధానంలో సమూల మార్పులకు, విద్యాహక్కు పరిరక్షణ చట్టాన్ని విద్యార్థులకు అనువుగా తీర్చిదిద్దడంలో యుటిఎఫ్ గత 50 సంవత్సరాలుగా ముందుండి పోరాటాలు చేస్తున్నది. ఈ పోరాటాల వరవడిని ఇలాగే కొనసాగించి విద్యా విధానంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు యుటిఎఫ్ యూనియన్ ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. స్వర్ణోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీపీ పాఠశాలలో యాదమరి యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి మని గందర ఆధ్వర్యంలో యదమరి యుటిఎఫ్ ఉపాధ్యాయ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వర్ణోత్సవాల జండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎస్టి భాష, జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు రెహనా బేగం, జిల్లా కార్యదర్శులు, పంటపల్లి సురేష్, ఏకాంబరం, పార్థసారథి, రెడ్డప్ప నాయుడు సరిత, జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గౌరవ సలహాదారులు శివాజీ గణేష్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు పార్థసారథి, ప్రధాన కార్యదర్శి సర్దార్, యుటిఎఫ్ యూనియన్ సీనియర్ నాయకులు ఎం.ఎస్ శేఖర్, వైఆర్ కృష్ణయ్య, రమేష్, మండల యూటీఎఫ్ ఉపాధ్యాయ బృందం సభ్యులు పాల్గొన్నారు.



## తూతూ మంత్రంగా గ్రామసభలు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** మండలం గాదంకి గ్రామంలో గ్రామసభ మండల తాసిల్దార్ భగవతి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం జరిగిన గ్రామసభలో రిసర్వే లు నష్టపోయినా రైతుల దగ్గర అర్జీలు స్వీకరించారు. వారు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కార దిశగా గ్రామ సభలో నష్టపోని రైతులు ఇచ్చిన అర్జీలను స్వీకరించి, వాటిని పరిశీలించి ఎక్కడికక్కడే పరిష్కరించే దిశగా ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈ గ్రామసభకు గ్రామప్రజలకు ఎటువంటి సమాచారం లేకపోవ డంతో తూతూ మంత్రంగా గ్రామసభలు ఇప్పటికైనా రెవెన్యూ అధికారు లు స్పందించి గ్రామ సభకు ముందుగా గ్రామంలో సమాచారం ఇస్తే ఎక్కువ మంది వారి సమస్యలు చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




## ఊహలు ఉండొచ్చు కానీ.. మన స్థాయిని మించకూడదు!

**అన్న సందేశంతో "ఊహల్లో జీవితాలు".. దర్శకుడు సుభాష్ బాబు వెల్లడి**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** సమాజంలో ప్రతి మనిషికి ఊహలు అనేవి ఉండడం సహజం.కానీ అవి మనస్థాయికి మించ కూడదు అనే సందేశంతో తాము "ఊహల్లో జీవితాలు" అనే చిత్రాన్ని ప్రారంభిస్తున్నామ ని చిత్ర దర్శకుడు సుభాష్ బాబు వెల్లడించా రు. గురువారంస్థానిక ప్రెస్‌క్లబ్‌లో చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్మయి క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెంబర్-2గా నిర్మితమవుతున్న ఈ చిత్రం నవంబర్లో ప్రారంభం అవుతుందని,మూడు షెడ్యూల్లో చిత్రీకరణ జరుపుతామని, షూటింగ్ మొత్తం రాజమండ్రి, శ్రీకాకుళం, హైదరాబాదులో జరుగుతుందని ఆయన వివరించారు. ఈ చిత్రం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందన్నారు. ఈ చిత్రంలో సీనియర్ నటులు సుమన్, ఆమని, కామెడీ యాక్టర్ గీతాసింగ్, కోట శంకర్రావులతో పాటు నూతన నటులు కూడా నటిస్తున్నా రన్నారు. ఈ చిత్రం మొత్తం ముగ్గురు కథ నాయకులు, ముగ్గురు కథ నాయికల చుట్టూ కథ తిరుగుతుందన్నారు. కచ్చితంగా ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని ఆయన స్పష్టం చేశారు.సమావేశంలో చిత్ర యూనిట్ సభ్యులు రాజు,కరాటే ధనంజయ, రెడ్డప్ప, బెంగళూరు పద్మ యూట్యూబ్ స్టార్ పొట్టి మామ, ప్రజ్వల్ పాల్గొన్నారు.



## మా జీవనాధారంపై దెబ్బ కొట్టిన వారిపై చర్యలు తీసుకోండి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తమ జీవనాధారమైన చేనేత ఫ్యాక్టరీలో ఉన్నటువంటి సుమారు 50లక్షల పైబడిన పట్టుచీరలు, పట్టు మెటీరియల్, నాలుగు మగ్గాలు, రోలింగ్ మిషన్, ఫర్నిచర్ తదితర ఆస్తులన్నిటిని ధ్వంసం చేసిన డి.రాజేశ్వరరావు, వి.సరోజినీ దేవిలపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని చేనేత కార్మికురాలు వడ్డి యశోద, ఆమె భర్త రామదాసు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ తిరుపతి రూరల్‌లోని గాంధీపురం పంచాయతీ శ్రీనగర్ కాలనీలో డి.రాజేశ్వరరావుకు చెందిన స్థలాన్ని లీజు ప్రాతిపదికన తాము తీసుకుని అద్దె చెల్లిస్తూ, ఎల్‌వివవర్లూమ్స్ పేరుతో తాము గత కొన్నేళ్లుగా నిర్వహించుకుంటున్నామ న్నారు. అయితే అద్దె చెల్లింపుల్లో భాగంగా తలెత్తిన వివాదంతో సాక్షాత్తు పోలీసుల సాక్షిగా వారు దౌర్జ న్యంగా వ్యవహరించి పవర్‌లూమ్‌ను ధ్వంసం చేశారన్నారు. ప్రతినెల అద్దె చెల్లిస్తున్నామని, అయినా వారు ఉన్న ట్టుండి స్థలాన్ని ఖాళీ చేయాలన్నారు. ఇంత ప్రాపర్టీ పెట్టుకుని ఉన్న ట్టుండి ఖాళీ చేయాలంటే తమకు కుదరదని, కావున కొంత సమయం కావాలని అడిగామ న్నారు. అది జరిగిన వారంలోపే స్థల యజమానులైన రాజేశ్వరరావు, సరోజినీ దేవిలు 100 నుండి 150 మందిని బయట వ్యక్తులు తీసుకొచ్చి దౌర్జన్యంగా తమ షాపును, ఫ్యాక్టరీని ధ్వంసం చేశారని కన్నీటిపర్యంతమయ్యారు. ప్రభుత్వం తమపై దయవుంచి న్యాయం చేయాలని వారు చేతులెత్తి వేడుకున్నారు.



## పాలకుల ఉదాసీన వైఖరితో కర్షకుల కరెంటు కష్టాలు తీరేదెప్పుడో?

(మొదటిపేజీ తరువాయి)

చూడాలంటూ మండిపడుతున్నారు. పాలకులు సైతం నాణ్యమైన విద్యుత్ రైతులకు అందించాలన్న ధ్యాస లేకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్కో ఉన్నతాధికారుల నిర్లక్ష్యం.. రైతులకు శాపంగా మారింది.సబ్ స్టేషన్ ద్వారా విద్యుత్ అందించి రైతులకు అండగా నిలవాల్సిన అధికారులు మొద్దు నిద్రలో జోగుతున్నారు. పలమనేరు శాసనసభ్యులు సైతం పట్టించుకోకపోవ డంపై రైతులు మండిపడుతున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి కొత్త సబ్ స్టేషన్ ద్వారా వి.కోట, బైరెడ్డిపల్లి రెండు మండలాల రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని కర్షకులు కోరుతున్నారు.




## రాబోయే కాలం డిజిటల్ టెక్నాలజీదే

(మొదటిపేజీ తరువాయి)

వినియోగించుకుని మార్కెటింగ్, పేమెంట్ తదితరాలు సులువుగా చేసుకోవచ్చునీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, మహిళా వర్సిటీ విసి ఆచార్య ఉమ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం



ఉమెన్ఐసిటి ఫ్రంటైర్ ఇనిషియేటివ్ అనేది వైపై డిఇక్స్‌గా నూతనంగా రూపు తీసుకుని మహిళా వ్యాపారవేత్తలుగా డిజిటల్ ప్రపంచంలోకి ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన శిక్షణ సామర్థ్యాలను అందించేందుకు రూపొందించబడిందన్నారు. భారతదేశంలో ఏకైక ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ సెంటర్‌గా 2018 నుంచి సుమారు 3000 మందికిపైగా మహిళలకు ఆత్మనిర్భర్ భారత్ అభివృద్ధి చేయడంలో మహిళ యూనివర్సిటీ ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఈ డిజిటల్ ప్రపంచాన్ని ఎదుర్కొని తాము నిర్వహిస్తున్న వ్యాపారాలను లాభసాటిగా మలుచుకునేందుకు అవసరమైన మెలకువలు వ్యాపార రంగంలో డిజిటల్ వ్యవస్థ వినియోగంపై అవగాహన పెంపొందించుకోవాలని, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ ఇవ్వనున్న వారిలో యునైటెడ్ నేషన్స్, థాయిలాండ్, సింగపూర్ ఫిలిప్పీన్స్, కొరియా ట్రైనర్స్ ఎంతో ఉత్తమమైన శిక్షణను ఇవ్వనున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ 19 నేపథ్యంలో మహిళలు అనేక వ్యాపారాలు చేయడానికి ఇబ్బందులు పడ్డారని, ఆ నేపథ్యంలో డిజిటల్ పేమెంట్ పద్ధతులకు ఎక్కువ ప్రాచుర్యం కలిగిందని తద్వారా డిజిటల్ పేమెంట్ పద్ధతులకు ఎక్కువ ప్రాధాన్యత సంతరించుకుందని, మహిళలకు సదరు వైపై డిఇక్స్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని నేటి కాలంలో ఈ - మార్కెటింగ్, ఈ - కామర్స్ ప్లాట్ఫాంలు ఔత్సాహిక మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగడానికి ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. హ్యాండీక్రాఫ్ట్, చేనేత, ఆహార పదార్థాలు తదితర ఉత్పత్తులను డిజిటల్ ప్లాట్ ఫామ్ ద్వారా అమ్మకాలు మహిళలు చేస్తున్నారని తెలిపారు. డాక్టర్ కియోంగ్ కో మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా ప్రముఖమైనదని, ఒక గృహంలో మహిళ తన కుటుంబానికి మార్గదర్శకురాలుగా నిర్ణయాలు తీసుకుంటుందని, మహిళలు మంచి నిర్ణయాలు తీసుకోగలుగుతారని తాను నమ్ముతున్నానని, మగవారికి ఏమాత్రం మహిళలు తీసిపోరని, ఈ కార్యక్రమంలో తాను పాలుపంచుకోవడం ఎంతో గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్సిహెచ్ఈ వైస్‌చైర్‌పర్సన్ ప్రో. పి.ఉమా మహేశ్వరి దేవి, కోర్ మెంబర్ వైపై, మహిళా వర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ ఆచార్య పి.విజయలక్ష్మి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజని, మాజీ విసి ఆచార్య వి.దుర్గాభవాని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## అరుణ్ కుమార్‌కు సన్మానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద బెంగళూరుకు చెందిన ప్రభాకర్, బాలకృష్ణ లక్ష్మీ భగవత వారి బృందం శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం జిల్లా జనసేన పార్టీ నాయకుడు అరుణ్ కుమార్‌కు సెలవ కప్పి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కోటి, నరేష్, పుష్పాల వెంకటేశ్వర్లు, శ్యామ్, రామ్ జయం, సుబ్రహ్మణ్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రుయాలో మెరుగైన వైద్య సదుపాయాలకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

తగినంత ఉందా అని ఆరా తీసి అవసరం మేరకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌కు సూచించారు. అనంతరం ఓపి విభాగాన్ని ఈ - ఔషధ తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఏ రోజుకు ఆ రోజే ల్యాబ్ రిపోర్టులను అందించేలా ఉండాలని అధికారులను ఆదేశించారు. స్పెషల్ సీఎస్ మీడియాతో మాట్లాడుతూ రుయా ఆస్పత్రి జిల్లాలోని పలు ప్రజలకు ఎంతో ముఖ్యమైనటువంటి ఆస్పత్రి అని, ఆస్పత్రిలో సదుపాయాలను ఏ విధంగా మెరుగుపరచాలి అనే అంశంపై సూపరింటెండెంట్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ తదితరులతో గత రెండు మూడు నెలలుగా దీనిపై దృష్టి సారించి మెరుగైన సేవలు అందించడానికి రూపకల్పన చేస్తున్నామని, అందులో భాగంగా ప్రస్తుతం ఏవిధంగా రుయా ఆస్పత్రిలో వైద్య సేవలు అందుతున్నాయని విషయంపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి సెక్యూరిటీ అంశం, మందుల స్టాక్, సీసీ కెమెరాల ఏర్పాటు, సర్జికల్ పరికరాలు, సిబ్బంది ఏర్పాటు తదితరాల పరిశీలన చేస్తున్నామని, ఏమైనా లోపాలు ఉంటే సరి చేసుకునేలా ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు. 90 కోట్ల రూపాయల వరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, పీజీ సీట్లు పెంచుతున్న నేపథ్యంలో సదుపాయాల కల్పన ఏర్పాటు కొరకు సివిల్ కన్స్ట్రక్షన్ కొరకు మంజూరు చేయడం జరిగిందన్నారు. పూర్తయిన వెంటనే మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఉదయం ఓ.పి, మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు ఓ.పి లక్ష్యంతో సాయంత్రం కూడా ఓ.పి ప్రారంభించడం జరిగిందని, రోగులు మళ్లీ రెండో రోజు రాకుండా అదే రోజు చికిత్స తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని, సంబంధిత ఫ్యాకల్టీ, సర్జికల్ సిబ్బంది తప్పకుండా ఆ సమయాల్లో అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ఈ రోజు తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖరన్, ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ పార్థసారథి తదితర వైద్య అధికారులు పాల్గొన్నారు.



## గ్రామాల్లోని సమస్యలపై చర్చించిన టీడీపీ మండలాధ్యక్షుడు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గ్రామాల్లోని సమస్యలపై కార్యకర్తలతో టిడిపి మండల అధ్యక్షుడు గురువారం ఎంపీడీఓ కార్యాల యంలో చర్చించారు. మండల అధ్యక్షుడు మాధవ రెడ్డి మాట్లాడుతూ మన టిడిపి ప్రభుత్వంలో ప్రజల కు నాయకులు అండగా ఉండాలన్నారు. గ్రామా ల్లోని మౌలిక వసుతులైన తాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం, సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకువస్తే సత్వరం వాటిని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి మండల పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంచినీటి ట్యాంకు ప్రహరీ గోడకు భూమి పూజ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మంచి నీటి ట్యాంకు ప్రహరీగోడకు గురువారం తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ భూమి పూజను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అమరావతి కాలనీ అభివృద్ధిలో భాగంగా మంచినీటి ట్యాంక్ ప్రహరీ గోడ నిర్మిస్తున్నట్లు తెలిపారు. అమరావతి కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించి అమరావతికాలనీ ఆదర్శకాలనీగా తీర్చిదిద్ద డమే తమ ఏకైకలక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయి లహరి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, టిడిపి కుప్పం మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, జనసేన కుప్పం సమన్వ యకర్త డాక్టర్ బి.వి.నరేష్, నేతలు కాణిపాకం వెంకటేష్, సత్యేంద్ర శేఖర్, వేలు, మణి, గని, అమరావతి కాలనీ వాసులు, టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ ఈఓ కృష్ణనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హుండీ ద్వారా 32వేల 758 రూపాయలు నగదు వచ్చినట్లు ఆయన తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షులు భూమనకు సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైఎస్‌ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమితులైన టిటిడి బోర్డు మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సత్యవేడు నియోజకవర్గ వైఎస్‌ఆర్సిపి సమన్వయకర్త నూకతోట రాజేష్ గురువారం భూమన నివాసంలో ఆయనను మర్యాదపూర్వ కంగా కలిసి ఘనంగా శాలువతో సత్కరించి అభినందించారు. భూమనను సత్కరించిన వారిలో వైసీపీ సీనియర్ నాయకులు బిరేంద్రవర్మ, భాను ప్రకాష్ రెడ్డిలు ఉన్నారు.



## శివయ్య సేవలో సినీ నిర్మాత దిల్ రాజు కుటుంబం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు తెలుగు సినీ నిర్మాత దిల్ రాజు కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం ఏఈఓ సతీష్ మాలిక్ స్వాగతం పలికి జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.

## 27న తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి పురస్కారోత్సవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితిని స్థాపించి 12సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా ఈనెల 27వ తేదీ ఆదివారం పురస్కారోత్సవం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి తులసి నాదం నాయుడు తెలిపారు. ఉదయం 9గంటల నుండి సాయి గార్డెన్ సిటీలో గల సొంత కళామందిరంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12మందికి పురస్కారోత్సవ పురస్కారాలతో బాటు100 పైగా పద్యాలు చెప్పగలిగే 50మంది పిల్లలకు బహుమతులు అందిస్తామన్నారు.



## తల్లి బిడ్డను పరామర్శించిన :డాక్టర్ ఆకుల

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం జనసేనపార్టీ నాయకుడు నాగరాజు భార్యకు పండింటి మగబిడ్డకు జన్మనివ్వడంతో జనసేన పార్టీ నాయకుడు నాగరాజు మొట్టమొదటి సారిగా అన్నదాన ధర్మకర్త డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్‌కు తెలిపారు. ఆయన వెంటనేస్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి తల్లి బిడ్డ యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పరామర్శించా రు. అనంతరం నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర జనసేన పార్టీ నాయకుడు పూల చైతన్య మోహన్, రూరల్ జనసేన పార్టీ నాయకుడు నాగరాజు, రమేష్, కాంత, వేణు, బాబు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి :ఆర్డీఓ

**యాదమరి, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. గురువారం అశ్విందా మండల పరిధిలోని కెనటంపల్లి గ్రామానికి చెందిన కే.మోహన్ నాయుడు, కుక్కలపల్లి గ్రామానికి చెందిన జ్యోతి, దారి సమస్య పరిష్కరించాలని స్పందన ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు నిమిత్తం ఆర్డిఓ ఫిర్యాదుదారుల గ్రామానికి వెళ్లి వారితో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకుని దారి సమస్యను పరిష్కరించారు. మండల స్థాయి పరిధిలో ఫిర్యాదు అందిన వెంటనే రెవెన్యూ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో యాదమిరి తహసీల్దార్ పార్థసారధి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.



## అధికారులను బెదిరించి అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి అధి కారులను బెది రించి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని పలమనేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వైకాపా నేతలకు తెలిపారు. మండలంలోని అభివృద్ధి పనుల విషయంలో ఎంపీపీని అడ్డుపెట్టుకొని వైకాపా నేతలు ఎంపీడీఓ ఖాదర్ భాషపై బుధవారం దురుసుగా ప్రవర్తించడాన్ని టిడిపి నేతలు తప్పుపట్టారు. అందులో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం మండల నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసేది చేతకాక ప్రస్తుతం పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పారదర్శకతతో పనిచేస్తున్న దన్నారు. అభివృద్ధి పనులను వైకాపా నేతలకే ఇవ్వాలనే అక్కసుతో అధికారులపై దౌర్జన్యాలకు పాల్పడితే వారికి అండగా తెలుగుదేశం నేతలు ఉంటారన్నారు. ఈ సమావేశంలో కొలమాసనపల్లి ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, సీనియర్ నాయకులు ధనుంజయ రెడ్డి, మల్లీశ్వర్ రెడ్డి, వెంకటరమణ, నాయకులు పెద్దబ్బ, సెల్వ రాజు, రామ్మూర్తి నాయుడు, స్వతంత్ర బాబు, అమరనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య నిర్వహణ నిరంతర ప్రక్రియ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం ప్రక్రియగా చేపట్టాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి, ఉపాధి హామీ ఎపిఓ చిన్న రెడ్డమ్మ, పరిపాలన అధికారి భాస్కర్ లతో కలసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ పనులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని, ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్య పెంచాలన్నారు. చలమంగళం, పెద్దపంజాణి, అమ్మరాజుపల్లి గ్రామ పంచాయతీ కేంద్రాలలో స్పెషల్ ఆధార్ క్యాంప్‌లు నిర్వహించి ఇప్పటివరకు 128 మందికి ఆధార్ అప్డేట్స్ చేసి ఆధార్ కార్డులు. జారీ చేసినట్లు తెలి పారు. గ్రామ సచివాలయాలలో సిబ్బంది సమయ పాలన పాటించా లని ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో ఎలాంటి ఆలస్యం ఉండ రాదని ఎప్పటికప్పుడు సత్వర చెల్లింపులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా తగిన చర్య తీసుకోవాలని తెలియజేశారు.



# జగన్‌కు బంధాల కన్నా ఆస్తిపాస్తులే మిన్న

### టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రక్త సంబంధాల కన్నా ఆస్తుపాస్తులు మిన్న అంటున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలలో రాష్ట్ర పరిపాలన ఏ విధంగా చేసుంటారు వర్ణించ డానికి మాటలు లేవని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కోదండ యాదవ్ మాట్లాడుతూ తల్లి బిడ్డల పవిత్ర బంధానికి వక్ర భాష్యం పలుకుతూ, ధనమే నాకు ముఖ్యమని, అన్నాచెల్లెళ్ల బంధం నాకు అక్కరలేదు తండ్రి వారసత్వంగా వచ్చిన ఆస్తిలో నేను వాటాలు ఇవ్వను అని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో కేసులు పెట్టడం భారతదేశ చరిత్రలో ఏ కొడుకు, ఏ తమ్ముడు, ఏ అన్నా, కూడా ఇంతవరకు చేయ లేదని, మొట్ట మొదటిగా ఇలాంటి దుష్ప్రభావంతో కూడినటు వంటి, అత్యాశతో కూడిన, దుర్మార్గపు ఆలోచనలు వచ్చిన మనిషి జగన్మోహన్ రెడ్డి ఐదుసంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించాడు అంటే ప్రజలు ఇది, మన దౌర్భాగ్యం అని బాధపడే పరిస్థితి అక్కా చెల్లెళ్లు, తల్లులు ఇలాంటి దుర్మార్గుడా అని ఆశ్చర్య పోయే పరిస్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో అక్కచెల్లెమ్మ లకు మంచి రోజులు వస్తున్నాయి మనందరి వైసిపి ప్రభుత్వం వస్తుం దని మీ జగనన్న ముఖ్యమంత్రి అయిన వెంటనే మీ ముఖాలు చిరు నవ్వులు వెలుగులు విరబూస్తాయని ఆనాడు ప్రతి పక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి సభలు సమావేశా ల్లో ప్రజలకు తల్లులకు, అక్క చెల్లెమ్మలకు, దండాలు పెట్టి మరీ మరీ ఇచ్చిన హామీలు ఏమైపోయా యి. జగన్మోహన్ రెడ్డి అక్క చెల్లెమ్మలకు తల్లులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

విశ్వస తనీయతకు మారుపేరైన జగన్మోహన్ రెడ్డి ఈనాడు నీ విశ్వాసం, విశ్వసనీయత ఏమైనాయని ప్రజల పక్షాన నిలిచి అడుగుతున్నామని, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడా ల్సిన బాధ్యత కర్తవ్యం ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి గా పరిపాలించిన జగన్మోహన్ రెడ్డికి లేదా ఇంకా ఎలాంటి దుర్మార్గా లు వినాలో ఇంకా సంస్కృతి సాంప్రదాయా లను హరించే విధంగా ఎలాంటి ప్రకటనలు చేస్తాడని ప్రజలు అసహనం వ్యక్తం చేసే పరిస్థితిలో ఉన్నామన్నారు. ఈసమావేశంలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్, నియోజకవర్గ ఎస్సీసెల్ కార్యదర్శి సురేష్‌లు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, KARIMELLA RAMEEZA, (Old Name) R/o, 19-3-2/G3/7E, Kanika Sidhaya Colony, DR Ambedhkar Law College, Tirupati DT AP. Have Changed My Name and Sur Name As KAREEMULLA RAMEEZABI (New Name), W/O KAREEMULLA RASOOL SAHEB.

# వి.కోట పోలీస్ స్టేషను తనిఖీ చేసిన ఎస్పీ మణికంఠ

**- వి.కోట సూర్య దినపత్రిక విలేఖరి సురేంద్రబాబుపై దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేస్తామని హామీ**



**వి.కోట మేజర్‌న్యూస్ :** వి.కోట పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు,ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ,విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా గరువారం జిల్లా ఎస్పీ మణికంఠ చందవోలు పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్టేషన్ పరిధిలో తీసుకున్న చర్యలను సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ దగ్గర రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు.రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి. డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాల పై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించి హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్,గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు,174 సిఆర్‌పిసి తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు,నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో సూర్య దినపత్రిక సురేంద్ర బాబుపై దాడి చేసిన నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. .పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు.స్టేషన్ లోని క్రైమ్ రికార్డ్స్ ను,కేసు డైరీ, రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్లో నమోదైన, కేసుల్లో వృత్తి నైపుణ్యత,సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి,నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి,సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చేయాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద,హెూటల్స్, లాడ్జిలు,లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, అదే విధంగా రాత్రి, పగల బీట్ల పని తీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గు తాయని తెలిపారు.రౌడీ షీటర్ల కదలికలు మరియు కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, దొంగతనాలు, గర్ల్ మిస్సింగ్, 174సి.ఆర్.పిసి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భూ వివాదాలు, పాత గొడవలు మొదలైన వాటిని లిస్ట్ అవుట్ చేసి ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ సిబ్బంది తో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాద్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలి అనే దానిపై సూచించారు. పోలీసు స్టేషన్ సిబ్బంది కి సంబంధించిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేస్తానని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## నడికుడి రైల్వే లైన్‌లో

## భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం

**- గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా**

**దక్కిలి మేజర్‌న్యూస్:** నడికుడి శ్రీకాళహస్తి రైల్వే నిర్మాణంలో భూములు కోల్పో యిన రైతులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా అన్నారు. గురువారం ఆయన మండలంలోని ఆల్లు రుపాడు, దేవునివెల్లంపల్లి, వెంబులూరు, మాధవాయపాళెం గ్రామాల్లో రైల్వే లైన్ నిర్మాణం జరిగే భూములకు నష్టపరిహారం అందించేందుకు గాను గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల భూములకు సంబంధించిన రికార్డులను స్థానిక రెవెన్యూశాఖ అధికారులతో పరిశీలన చేశారు. మొదట విడత కింద ఇప్పటికే భూములను గుర్తించారు. గురువారం నడికుడి రైల్వేలైన్‌కు సంబంధించి 105 ఎకరాల భూముల రికార్డులను ఆయన పరిశీలించారు. అంతేగాక రైతులు అధికారులు రెవెన్యూ రికార్డులు, ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతాలు తీసుకొన్నారు. ఆయన వెంట మండల తహశీల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## సోలార్ ప్లాంట్ పురోగతిపై సమీక్షించిన స్మార్ట్ సిటీ ఎండీ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్మార్ట్ సిటీ నిధులతో తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన ఆరు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ పనుల పురోగతిపై స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో సమీక్షించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో పనుల పురోగతిపై స్మార్ట్ సిటీ అధికారులు, ఏఈకాం, నోవాటేల్ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇచ్చిన గడువు కంటే ఎక్కువ సమయం అవుతున్నా ఎందుకు ఆలస్యం అవుతోందని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి సోలార్ ప్లాంట్ శుభ్రం చేసి పనులు చేయాలని అన్నారు. స్మార్ట్ సిటీ అధికారులు, ఏఈకాం ప్రతినిధులు సమన్వయం చేసుకుని వీలైనంత త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేసి వినియోగంలోనికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, డి.ఈ.లలిత, ఏఈకాం ప్రతినిధులు బాలాజీ, అనిల్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన జిల్లా జడ్జ్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు. జిల్లా జడ్జ్ ఆదేశాలు మేరకు గురువారం శ్రీకాళహస్తి పట్టణం ఆర్పిబిఎస్ జడ్పీ బాయ్స్ హై స్కూల్లో జరుగు మధ్యాహ్న భోజన పథకాన్ని 12వ వాదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ తనిఖీ చేసి పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకంలో వడ్డించు ఆహారంను రుచి చూసి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిరోజు జరుగు కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల అధ్యపకులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు. కోర్టు సిబ్బంది. పారా లీగల్ వలంటరీలు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- అధినేత ఆశయానికి అనుగుణంగా పని చేయండి**

**- తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చిన ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో విజయవంతం చేయాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. తెలుగు తమ్ముళ్లకు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అక్టోబర్ 26వ తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించనున్న నేపథ్యంలో ఆయన దీనిపై గురువారం స్పందించారు. పార్టీ సభ్యత్వం శ్రేణులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త గుర్తుంచుకొని, గతం కంటే ఈసారి సభ్యత్వ నమోదును పెంచాలని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నూతన సభ్య త్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, రూ.100 లతో సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు, సహజ మరణానికి రూ.10వేలు వర్తిస్తుందన్నారు. నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలకు, అభిమానులకు, సానుభూతి పరులకు పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. టీడీపీ సభ్యత్వంతో ప్రతీ కార్యకర్తకు భరోసా ఉంటుందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, తమ అధినేత చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగు ణంగా నాయకులందరూ ఐక్యంగా పని చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న అన్ని డిపార్టుమెంట్ లలో పనిచేసే మహిళా ఉద్యోగులకు వారి విధినిర్వాహణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా,సహచర ఉద్యోగులతో వేదింపులు లేకుండా చూడాల్సిన బాధ్యత సంబందిత కార్యాలయాలలో పనిచేస్తున్న అధికార్లే మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటి ఆద్వర్యంలో పనిచేస్తున్న రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ జెనరల్ శ్రీమతి పొన్నూరు విజయలక్ష్మి,స్టేట్ అసోషియేట్ చైర్ పర్సన్ శ్రీమతి సైకం శివకుమారిరెడ్డి విజ్ఞప్తి చేసారు. గురువారం సాయంత్రం తిరుపతి కలెక్టరేట్‌లో ఏపిజెఏసి అమరావతి, తిరుపతి జిల్లా చైర్మన్ గోపినాథ్ రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా ఏపిజేఏసి మహిళా విభాగం చైర్ పర్సన్ పి. సంధ్యారాణి అధ్యక్షతన,జిల్లా మహిళా జెనరల్ సెక్రటరీ శ్రీమతి పద్మజ ఆద్వర్యంలో జరిగిన తిరుపతి జిల్లా స్ధాయి ఉమెన్ ఎంప్లాయిస్ కమిటి సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న స్టేట్ సెక్రటరీ జెనరల్ శ్రీమతి పొన్నూరు విజయలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఉద్యోగుల సమస్యలు పై ఏ ఒక్క జేఏసి నాయకులు ఉద్యమ బాటపట్టేందుకు ముందుకు రాకుండా వెనకడుగు వేసినప్పటికీ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యయ, కార్మిక, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సమస్యలు,ఉమెన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం, ఉద్యోగులకు రావల్సిన భకాయిల కోసం 92 రోజులు ఉద్యమం చేసి ఉద్యోగులకు సంబందించిన ఆర్ధిక, ఆర్థికేతర సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసింది ఒక్క ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాత్రమేనని విజయలక్ష్మి తెలిపారు. ఈసమావేశంలో పాల్గొన్న మరో ముఖ్యఅతిధి ఏపిజేఏసి అమరావతి ఉమెన్ కమిటి స్టేట్ అసోషియేట్ చైర్ పర్సన్ శ్రీమతి సైకం శివకుమార్ రెడి మాట్లాడుతూ మహిళలను ఇబ్బందులను తెలియ పర్చేందుకు అన్ని జిల్లాకలెక్టర్శు కార్యాలయాలలో షీ బాక్సులు ఏర్పాటు చేయించాలని,అలాగే ఉమెన్ ఉద్యోగులు పనిచేస్తున్న అన్ని కార్యాలయాలలో ఉమెన్ ప్రోటక్షన్ సెల్సులి ఏర్పటుచేయాలని, అన్ని కార్యాలయాలలో మహిళాఉద్యోగులకు కనీస వసతలు కల్పించేలా ఆయా డిపార్టుమెంట్లుకు చెందిన అధికార్లు బాధ్యతలు తీసుకొనేలా రాష్ట్రంలో అన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్శును జిల్లా ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం ఆద్వర్యంలో కలసి విజ్ఞప్తులు చేస్తున్నామని సైకం శివకుమారి రెడ్డి అన్నారు.

**డివిజన్ స్థాయి ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం కమిటీలు ఎంపిక :** చిత్తూరు జిల్లాల్లో 4 డివిజన్లు తిరుపతి, శ్రీకాళహస్తి గూడూరు, సూళ్లూరుపేట డివిజనుల కమిటీలు ఉండగా తిరుపతి డివిజన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

## అలిపిరి కాలినడకన నందమూరి రామకృష్ణ



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి దర్శనార్థం నందమూరి రామకృష్ణ తిరుమలకు చేరుకున్నారు..నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నా కోరిక నెరవేరడంతో రామకృష్ణ అలిపిరి పాదాల చెంత నుంచి కాలిబాట గుండా తిరుమలకు వచ్చారు. తిరుమ లకు వచ్చిన ఆయనకు పలువురు నేతలు, నందమూరి అభిమానులు ఘన స్వాగతం పలికారు..రేపు ఉదయం శ్రీవారి అభిషేక సేవలో ఆయన పాల్గొనున్నారు..ఆయన వెంట రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మతో పాటు పలువురు కార్యకర్తలు వున్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# మామిడి పంట సస్య రక్షణపై రైతులకు అవగాహన

**- కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మామిడి పంట పూత నుండి కోత వరకు లాభ సాటి సాగు పద్ధతులపై సచివాలయ పరిధిలో గల ఉద్యాన, వ్యవసాయ అధికారులు రైతులకు అండగా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరు లోని మ్యాంగో భవన్ లో మామిడి పంట సస్య రక్షణ చర్యల పై సచివాలయ ఉద్యాన, వ్యవసాయ అధికారులకు ఉద్యాన శాఖ ద్వారా నిర్వహించిన అవగాహన సదస్సునకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విచ్చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మామిడి రైతుకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వచ్చేలా మెరుగైన పంట విధానాల పై అవగాహన కల్పించాలని సూచించారు. ఒక పంటకు మరొక పంటకు కొంత సమయం ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఒక్కొక్క సచివాలయ పరిధిలో 200 నుండి 300 మామిడి రైతులు ఉంటారని, అందులో సాగు విధానంలో శ్రేష్టమైన, అధునాతన పద్ధతు లను, పంట తెగుళ్ళను నివారించడంలో అవలంభిస్తున్న పద్ధతులను రైతుల నుండి అభిప్రాయాలు,సూచనలు తెలుసుకుని అవసరమైన రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పంట సమయంలో వినియోగించే ఎరువులు, క్రిమి సంహారక మందుల మోతాదు పై అవగాహన కల్పించి అనవసర సాగు ఖర్చును నియంత్రించి ద్వారా లాభం చేకూర్చగలమని తెలిపారు. మామిడి తోటల్లో చెట్ల కు బాగా సూర్యరశ్మి తగిలేలా చూసుకుంటే చీడ, పీడల బెడద తగ్గుతుందన్నారు. చెట్టు వయసును బట్టి పశవుల ఎరువులు, యూరియా,సూపర్ పాస్పేట్, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ లను మొక్కలకు అందించాలన్నారు. జింక్, బోరాన్ ధాతుల లోపాలను అరికట్టడానికి సూక్ష్మ ధాతువులైన జింక్ సల్ఫేట్, బోరాన్ ను నీటిలో కలపి 20 రోజులకు రెండు సార్లు పిచికారీ చేయాలి. నేల స్వభావము,వాతావరణ పరిస్థితులను బట్టి 10 నుండి 15 రోజుల వ్యవధిలో చెట్లకు నీరు పారించాలన్నారు. డ్రిప్ ద్వారా ప్రతి మూడు రోజులకు ఒకసారి చెట్టుకు 200-300 లీటర్ల చొప్పున డ్రిప్పర్ ల ద్వారా నీరు అందిస్తే ఎక్కువ శాతం వేర్లకు నీరు అందుతుందన్నారు.తక్కువ దిగుబడి,మార్కెట్ లో మంచి ధరలు పలకని రకాలకు చెందిన మొక్కలకు తలమార్పిడి పద్ధతులను అవలంభించి అధిక దిగుబడినిచ్చే మొక్కలను అంటుకట్టాలన్నారు. ఈ అవగాహన సదస్సులో ఉద్యాన,వ్యవసాయ, ఏపీఎంఐపీ అధికారులైన మధుసూదన్ రెడ్డి మురళీకృష్ణ బాలసుబ్రమణ్యం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# కూటమి ప్రభుత్వంలో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**- డ్రోన్ సమ్మిట్‌తో ఏపీ సత్తాను ప్రపంచానికి చూపించాం**
**- చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభు త్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణ యాలపై ఎమ్మెల్యే మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా రాష్ట్రంలోని మహిళలకు దీపావళి కానుకగా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి క్యాబినెట్ ఆమోదముద్ర వేయడం, దీపా వళి పండగ నుంచే ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసు కోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన మాట ప్రకారం ప్రజల సంక్షేమం కోసం ప్రతి హామీని కూటమి ప్రభు త్వం కచ్చితంగా అమలు చేస్తుందని చెప్పారు. ఉచిత ఇసుక పథకా న్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడం, ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం సీనరేజీ, డీఎంఎఫ్, జీఎస్టీ రద్దు చేయడం జరిగిం దన్నారు. ఆలయ పాలక మండళ్లలో సభ్యుల సంఖ్య పెంచడంతో పాటు సభ్యులుగా బ్రాహ్మణులు, నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలనే నిర్ణయం చరిత్రాత్మకమైనదన్నారు. విజయవాడలో నిర్వ హించిన అంతర్జాతీయ స్థాయి డ్రోన్ సమ్మిట్ విజయవంతమై ఏపీ సత్తాను ప్రపంచానికి చాటిందన్నారు. భవిష్యత్తులో యువతకు ఈ రంగంలో ఉపాధి లభించడంతో పాటు, విపత్తులు, సవాళ్లను ఎదు ర్కోవడంలో డ్రోన్ల వినియోగం ఎంతో కీలకంగా మారుతుందన్నారు. సీఎం సారథ్యంలో రాష్ట్రం శరవేగంగా ముందుకు వెళుతుందన్నారు.

# పోలియో రహిత దేశాన్ని నిర్మిద్దాం

**- డీఐఈఓ హనుమంతరావు**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** పోలియో రైతు దేశాన్ని నిర్మించ డానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ హను మంతరావు తెలిపారు. గురు వారం చిత్తూరు నగర పరిధి లోని స్థానిక ప్రశాంత్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ఏరియా నందు ప్రపంచ పోలియో నివా రణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. మన దేశం కూడా పోలియో పూర్తి నివారణ దశలో ఉన్నందున ప్రజలందరూ తప్పనిసరిగా పోలియోపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలియో అనేది వైరస్ ద్వారా సంక్రమిస్తుందని . తద్వారా పూర్తిగా నరాలు సచ్చబడి బెడ్ కే పరిమితం కావాల్సి వస్తుంది. కావున ప్రతి చంటి బిడ్డకి కచ్చితంగా డ్యూ డేట్ ప్రకారం పోలియో చుక్కలు తప్పక ఇప్పించినట్లయితే పోలియో నివారణకు మన వంతు కృషి చేసి పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అలాగే మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం క్రింద ఇంటింటి సర్వే పక్కగా చేయాలన్నారు. తద్వారా ఇప్పటివరకు వ్యాధి నిరోధక టీకాలు వేసుకోని పిల్లలను గుర్తించి స్పెషల్ ఇంద్రధనస్సు క్యాంప్ నందు వారందరికీ టీకాలు వేసినట్లయితే ప్రాణాంతక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి మహిళా కుటుంబానికి ఆర్థిక భరోసా కావాలి : సెట్విన్ సీఈఓ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్వయం ఉపాధితో ప్రతి మహిళా ఆర్థికంగా బలోపేతమై కుటుంబానికి బాటనటగా నిలవాయి సెట్విన్ సీఈవో మురళీకృష్ణ పిలుపు నిచ్చారు. మబ్బు సూర్యనారాయణరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు చెన్నారెడ్డి కాలనీలో నిర్వహించిన ఉచిత టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు గురువారం సెట్విన్ కార్యాలయం వద్ద సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి అయిను ముఖ్య అతిథిగా విచ్చేసి శిక్షణ పూర్తి చేసుకున్న 70 మంది మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ కాళ్లపై తాము నిలిచేందుకు ఇలాంటి స్వయం ఉపాధి శిక్షణలు ఎంతగానో దోహదపడతాయని, వీటిని అందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మబ్బు సూర్యనారాయణరెడ్డి, దిశా పోలీసు స్టేషన్ సీఐ తమిమ్ అహ్మద్, ఏపీ నైపుణ్యాభివృద్ధి డైరెక్టర్ లోకనాథం, సెట్విన్ మేనేజర్ మోహన్, కార్యదర్శి నాయక్, ట్రస్ట్ కోఆర్డినేటర్ రేవంత్, మహిళలు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక మార్గంతో జీవిత సాఫల్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** భారతీయ సంస్కృతికి ఆధారాలు ఆగమాలు, ఆగమ శాస్త్రం భగవన్నిర్మితం, భగవదను గ్రహంకు మనమందరం పరితపించి ఆధ్యాత్మిక మార్గంలో మన జీవన యాత్ర సఫలం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తిరుమల విశాఖ ట్రస్టు కార్యదర్శి గుంజం ప్రభాకరాచార్యులు తెలిపారు. జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో తొమ్మిది రోజులు పాటు చేపట్టిన అర్చనం అనే అంశంపై జాతీయ కార్యశాల గురువారం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యవక్తిగా విచ్చేసి మాట్లాడారు. విశిష్ట సంప్రదాయాలు ఆచారాలు భక్తి మార్గాలు మేళవించిన శ్రీవారి ఆలయం అని, ఆ ఆలయార్చన ద్వారా మనం తెలుసుకోవలసిన జ్ఞానం ఎంతైనా ఉందన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ తట్టా విజయ రాఘవాచార్యులు ప్రసంగిస్తూ ఆలయాలలో అర్చకుని పాత్ర కీలకమైనదని, అర్చకునికి విశేష అర్హతలు అవసరమన్నారు. అర్థ పంచకం శరణాగతి తత్వాలు అలవర్చుకొని అర్చన చేస్తే విశేష ఫలితాలు ఉంటాయని తెలిపారు. అనంతరం కార్యశాల కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ వేదాంతం విష్ణు భట్టాచార్యులు అతిథులను ఘనంగా ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆన్లైన్ ద్వారా 60 మంది అర్చకులు పాల్గొన్నారు.



## పెచ్చులు ఊడుతున్న పిఎంఆర్ కాంప్లెక్స్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ బొమ్మ పక్కనే ఉన్న మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పీఎంఆర్ కాంప్లెక్స్ స్లాబ్ సన్ సైడ్ పెచ్చులు ఊడిపోతూ శిథిల వ్యవస్థలో ఉన్నది. కాంప్లెక్స్ పక్కనే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఉంది. అక్కడికి న్యాయం కోసం ప్రజలు వస్తుంటారు. ఇటు అగ్రహారం స్కూల్ ఉంది. స్కూల్ వదిలినప్పుడు ఈ గేటు మార్గాన స్కూల్ పిల్లలు సాయంత్రం ఆదారి మార్గాన ఇంటికి పోతారు. పక్కనే కాంప్లెక్స్ శిథిల వ్యవస్థలో ఉంది. ఎప్పుడు కూలిపోతుందో ఎక్కడ పడిపోతుందో అక్కడ పక్కనే ఉన్న, కాంప్లెక్స్‌లో జీవనో పాది కోసం కొందరు రూములను బాడుగ తీసుకుని తన జీవనోపాధి సాగిస్తున్నారు. ప్రమాదమని తెలిసినా కూడా. కాంప్లెక్స్ లో ఉన్న బాడుగకు ఉన్న యాజమాన్యాలు, స్కూల్ పిల్లలు. స్థానికులు భయభ్రాంతులతో ఉన్నారు. పలు పత్రికలో వచ్చినా కూడా అధికారులు నిమ్మక నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని. స్థానికులు. కాంప్లెక్స్ లో ఉన్న యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శిథిల వ్యవస్థలో ఉన్న పీఎంఆర్ కాంప్లెక్స్ డిస్మెల్ చేసి కొత్త కాంప్లెక్స్ మంజూరు చేయాలని. స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని యండి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో అమెరికన్ లేజర్ కంటి వైద్యశాల సౌజన్యంతో గురువారం ఉచిత నేత్ర శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు వందమంది వరకు గ్రామస్తులు కంటిపరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అమెరికన్ లేజర్ కంటి వైద్యశాల సిబ్బంది డిఓఏ కేశవులు. రాజేష్. పంచాయితీ కార్యదర్శి చంద్రకళ. సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట ఎస్సైపై చర్యలు తీసుకోవాలి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట సబ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మనాయుడు పై చర్యలు తీసుకోవాలంటూ సూళ్లూరుపేట బార్ అసోసియేషన్ గురువారం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ సూళ్లూరుపేటలో గత 33 సంవత్సరాలుగా న్యాయవాదిగా పనిచేయుచున్న కే 'ధర్మ ప్రసాదు.పై సూళ్లూరుపేట సభ ఇన్స్పెక్టర్ బ్రహ్మయ్య, అనుచితంగా ప్రవర్తించి స్టేషన్ నుంచి బయటకు కానిస్టేబుల్‌ల చేత గెంటివేయడం సరైన పద్ధతి కాదని అటువంటి ఎస్ఐపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు .సివిల్ వివాదంలో న్యాయవాదిని పోలీస్ స్టేషన్ కు పిలవడమే కాకుండా వారిపై అనుచితంగా ప్రవర్తించి దుర్భాషలాడి న్యాయవాదిని దూషించడం సబబు కాదని అన్నారు. తమకు తగిన న్యాయం చేయాలని అప్పటివరకు విధులను బహిష్కరించి న్యాయ వాదులకు న్యాయం జరిగేంత వరకు నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలియజేశారు. ఆయన వెంట సూళ్లూరుపేట అసోసియేషన్ న్యాయవాదులు ఉన్నారు.

## గుంతల మయమైన రోడ్లు... పట్టించుకోని అధికారులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు గుంతలమయమై వాహనాలు తిరగాలంటే ఇబ్బందిగా మారుతుంది గత కొన్ని నెలలుగా ఆర్టీసీ బస్టాండ్ చుట్టుపక్కల ఉన్న రోడ్డు గుంతలమయమై వాహనాలు తిరగాలంటే ఇబ్బందిగా మారుతుంది ఇటీవల కురిసిన వర్షాలకుఎక్కడ బురదలో జారీ పడతామా అన్నట్టు వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు గుంతలకు మరమ్మత్తు చేయాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండ్, ప్రక్కన ఉన్న రోడ్లను గుంతలు పూడ్చి వాహన చోదకులనుఇబ్బంది నుండి కాపాడుతారా అని ఎదురుచూస్తున్నారు.

## చిట్టి చెరువు ఆక్రమణపై సర్వే

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చిట్రెడ్డిపల్లికి చెందిన చిట్టిచెరువు ను కొందరు ఆక్రమించుకున్నారని,ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పిర్యాదులు గ్రామస్తులు చేశారని,చిట్టి చెరువు సర్వే నెంబర్ 216 లో విస్తీర్ణం 81 సెంట్లుఆక్రమణకు గురైనట్లు, పిర్యాదుసిటిఆర్ 202410211193 పై విచారణ నిమిత్తం గురువారం చౌడేపల్లి తాహాశిల్దార్ తన బృదంతో ఆక్రమణ స్థలాన్ని సర్వేచేసి మూడురోజులలో ఆక్రమణ స్థలంలో ఆక్రమణలు తొలగించాలని,లేని పక్షంలో చట్టరిత్యా చర్యలు ఉంటాయని తాహాశిల్దార్ తెలిపారు.



## జన వాసాలు మధ్య టపాసులు అంగళ్లకు అనుమతి వద్దు

### - శ్రీకాళహస్తి విద్యార్థి యువజన సంఘాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో టపాకాయలు అంగళ్ళు కు పర్మిషన్ ఇవ్వద్దంటూ విద్యార్థి యువజన సంఘాలు ఆర్డీఓకి వినతిపత్రం అందించారు. ప్రజల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పర్మిషన్ ఇస్తున్నారన్నారు. దీనిపై విద్యార్థి సంఘాలు ధర్నా చేస్తూ టపాసులు అంగళ్లను నిర్వహిస్తే అంగళ్లను ధ్వంసం చేస్తామంటూ హెచ్చరించారు. ఈ సందర్భంగా గురువారం వామపక్ష విద్యార్థి సంఘాలు. హ్యూమన్ రైట్స్ సంఘాలు నాయకులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో



రానున్న దీపావళి పండుగ నిమిత్తం టపాకాయలు అమ్మటానికి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో పర్మిషన్ ఇవ్వద్దని ప్రభుత్వ అధికారులకు వివరించిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కళాశాల చుట్టూ 150 పడకలు ప్రభుత్వ ఆసుపత్రి. ఎస్సీ. ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్. ఎంజీఎం స్కూలు. కాలేజీ అన్న క్యాంటీన్. కరెంట్ సబ్ స్టేషన్. ఆర్టిసి బస్టాండ్ లు ఉన్నవి పొరపాటున ఏదైనా ప్రమాదం జరిగితే కోట్ల రూపాయలు ప్రభుత్వ. ప్రజాధనం పెద్ద మొత్తంలో ప్రజలు ప్రాణాలు నష్టపోయేటటువంటి అవకాశం ఉంది అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ నుండి బయటపడలేని పరిస్థితి ఇవన్నీ తెలిసి కూడా పెద్ద పర్మిషన్లు ఇచ్చిన ప్రభుత్వ అధికారులు ఏ రకంగా ఆలోచించి పర్మిషన్ ఇచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. వెంటనే ఆ షాపులన్నింటినీ కూడా ధ్వంసం చేయడానికి ఏమాత్రం వెనకాడ బోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కోగిలి మునిచందు. అధ్యక్షులు అభి పి డి ఎస్ యు నాయకులు ఎస్ జాకీర్. హ్యూమన్ రైట్స్ నాయకులు విష్ణుకాంత్. అబ్దుల్ కలాం. మునుగోవిందు. ఎస్ఎఫ్ఐ నాయకులు గురవయ్య. రిజ్వాన్. సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 పథకాలు అమలు చేయాలి

### - ఏఐసీసీ జిల్లా ఇన్ఛార్జ్ ఈదా సుధాకర్ రెడ్డి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికలు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చాలని ఏఐసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తిరుపతి జిల్లా ఇన్ఛార్జ్ ఈదా సుదాకర్ రెడ్డి అన్నారు. గురువారం ఏఐసీసీ మెంబర్ సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఆర్ అండ్ బి బంగ్లాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్న ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్కహామీ కూడా నెరవేర్చే దిశగా అడుగులు వేయడం లేదని, అబద్ధపు హామీలు, బూటకపు మాటలు చెప్పి గద్దెనెక్కిన ఉమ్మడి ప్రభుత్వం 'ప్రజలకు ఇచ్చిన హామీలను పక్క తోవ పట్టిస్తున్నారని తిరుపతి జిల్లా ఇంచార్జ్ బాలగురవం బాబు అన్నారు. త్వరలో ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రతి నియోజకవర్గానికి వచ్చి ప్రతి కార్యకర్తని, ప్రతి నాయకుడిని పలకరిస్తారని అన్నారు. 2029 లో వచ్చే శాసనసభ ఎన్నికల్లో కచ్చితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వస్తుందని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ మావుడూరు వెంకటా చలపతి మాట్లాడుతూ పోయిన ఐదేళ్లలో జరిగిన రాక్షస పాలనే ఇప్పుడు కూడా జరుగుతుందని, దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేంతవరకు ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నిద్రపోదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దెపూడి రాజారెడ్డి, హుస్సేన్ కుమార్, వెంకట రత్నయ్య, రమేష్ నాయుడు లోకేష్ రెడ్డి చిరంజీవి, చిన్నయ్య, రవి, దశ రెడ్డి, మునికృష్ణయ్య, వెంకటసుబ్బయ్య, జయరామయ్య, రాఘవయ్య, సుబ్రహ్మణ్యం, రాజ, తిరుపాలు, వెంకటసుబ్బయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 26న గంగమ్మ ఆలయ పనులు లీజుకు బహిరంగ వేలం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఏడాది పాటు వివిధ పనులు లీజు కోసం ఈనెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు హిందూ దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం చేపడుతున్నట్లు ఆలయ ఈవో జయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో అమ్మవారికి భక్తుల సమర్పించే చీరలు, రవిక పీసులు సేకరణ, కొబ్బరి చిప్పలు సేకరణ, వెయ్యికళ్ల దుత్తలు విక్రయం, సజీవ కోళ్ల సేకరణ, పాదరక్షలు భద్రపరిచి రుసుం వసూల్లు కోసం ఏడాది పాటు లీజు హక్కు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ వేలంలో లీజు హక్కు పొందిన వారు నవంబర్ 1వ తేదీ నుంచి 2025 అక్టోబర్ 30వ తేదీ వరకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు మరిన్ని వివరాలకు ఆలయంలోని కార్యాలయంలో పని వేళలల్లో సంప్రదించవచ్చని తెలిపారు.

## పుట్ పాత్ రోడ్డు ఆక్రమించిన వ్యాపారాలు చేస్తే జరిమానా తప్పదు : ఎస్పీ

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ రోడ్డుకి ఇరువైపులా వాహనాల, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగించే వ్యాపారులపై కేసులను నమోదు చేసి 55 మందిని 3వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా జడ్జి సంధ్యారాణి ఒక్కొక్కరికి రూ.500ల చొప్పున మొత్తం 55మందికి రూ.27,500ల జరిమానా విధించారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

## నాయీ బ్రాహ్మణులకు చరిత్రలో అరుదైన గౌరవం దక్కింది

### - రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారాం

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లు రాష్ట్రంలో చరిత్రలో ఎప్పుడు లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో అరుదైన గౌరవం దక్కిందని రాష్ట్ర సాధికారిత సమితి అధ్యక్షులు వైద్యం శాంతరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో నాయి బ్రాహ్మణులకి అన్ని దేవాలయాల పాలకమండలిలో సభ్యుడుగా అవకాశం కల్పించే విధంగా క్యాబినెట్ మీటింగ్ లో తీర్మానం చేయడం జరిగినదన్నారు. చాలా పకడ్బందీగా ఏ బి.సి కులానికి నష్టం జరగకుండా, భవిష్యత్తులో నాయి బ్రాహ్మణులకి కూడా నష్టం ఏ విధంగా జరుగుకూడదని ఉద్దేశంతో మన కులం



రాజకీయంగా ఎదగాలని, ఆర్థికంగా ఎదగాలని, సమాజంలో మన కులం వారికి కూడా గౌరవం దక్కలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు నాయి బ్రాహ్మణులకి అన్ని దేవాలయాల పాలకమండలిలో సభ్యులుగా అవకాశం కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు.నాయి బ్రాహ్మణులు అందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నాయి బ్రాహ్మణులు కులం భవిష్యత్తులో ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ వెంటనే నడుస్తుందని, రాష్ట్రంలో నాయి బ్రాహ్మణ సోదరులందరూ టీడీపి వెంట నడుస్తామని మాటిస్తూన్నామన్నారు.ఇంకా వేరే నామినేట్ పోస్టుల్లో కూడా తమకు అవకాశాలు కల్పించాలని, కో ఆప్షన్ మెంబర్లుగా కూడా అవకాశం ఇవ్వాలని రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారాం కోరారు.

## షిరిడి సాయి ఆలయానికి రూ.లక్ష విరాళం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక పల్లి వీధిలోని శిరిడి సాయిబాబా ఆలయానికి బొమ్మగుంటకు చెందిన పద్మావతి గురువారం లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులు సునీల్ చక్రవర్తి, శ్రీనివాసులకి అందజేశారు. ఈ విరాళాన్ని అన్నదానానికి వినియోగించాలని దాత విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దాత పద్మావతిని ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేసి ఘనంగా సత్కరించి స్వామి వారిచేత ప్రసాదాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ కార్పొరేటర్ సి.కే. రేవతి పాల్గొన్నారు.

## పశు గణనకు రైతులు అందరూ సహకరించాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** పశు గణనకు రైతులు అందరూ సహకరించాలని పశుసంవర్ధక శాఖ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ సురేష్ కోరారు. 1919 నుండి కాలానుగుణంగా దేశవ్యాప్తంగా నిర్వహించబడిందన్నారు. తాజాగా 21వ జాతీయ పశుగణన కార్యక్రమం 2024 అక్టోబర్ 25 నుండి ఫిబ్రవరి 2025 వరకు నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గూడూరు నియోజకవర్గంలో 13 మంది సూపర్ వైజర్లు 61 మంది ఎన్యూమరేటర్లు అన్ని గ్రామాల్లో ఇళ్లను సందర్శించి, పశుసంపద లేని, పశువుల పెంపకం సాగిస్తున్న రైతుల వివరాలను , ఆవులు, బర్రెలు, గొర్రెలు, మేకలు, కోళ్లు, కుక్కలు, రైతులు వ్యవసాయ సాగుబడి కొరకు ఉపయోగిస్తున్న పనిముట్ల వివరాలను నమోదు చేస్తారన్నారు. రైతలకు మార్కెట్ లు మొదలైన వాటిని సేకరించి జాతీయ స్థాయిలో అనుసంధానానికి ఉన్న అవకాశాలను తెలియ చేస్తామన్నారు. పశు గణన పూర్తైన ఇంటిలో స్టిక్కర్ అంటిస్తారు. రైతులు ఇంటి ముంగిటకు వస్తున్న ఎన్యూమరేటర్లకు సహకరించి ఆధునిక మార్కెట్ సౌకర్యాలు పొందాలని తెలిపారు.

## మృతదేహానికి పంచనామా

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం కోగిలి వద్ద అనుమానస్పద స్థితిలో మృతి చెందిన చెంచుకృష్ణయ్య మృత దేహానికి పంచనామా నిర్వహించారు. రెండు రోజుల క్రితం చిట్టమూరు మండల వద్ద రొయ్యల గుంటల వద్ద కాపల ఉన్న చెంచుకృష్ణయ్య మృతి చెందారు. దీనిపై కుటుంబ సభ్యులు, స్థానికంగా ఆందోళన వ్యక్త చేయడంతో మృత దేహాన్ని వెలికి తీసి గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గురువారం ఉదయం రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## బీసీ కాలనీలో నీటి సౌకర్యం కల్పించండి



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండలం, పై పాల్యం గ్రామపంచాయతీ బీసీ కాలనీలో గత మూడు నెలలుగా నీళ్లు రాలేదని బీసీ కాలనీకి చెందిన మహిళలు రోడ్డుపైన బిందెలతో గురువారం ధర్నా నిర్వహించారు. బోరు నుండి ట్యాంక్ కు నీళ్లు పైప్ లైన్ ద్వారా ఇంటింటికి డైరెక్ట్ గా కొళాయి కనెక్షన్ ఇవ్వడం ద్వారా నీళు పోవడం లేదని సుమారు 20, 30 కనెక్షన్ డైరెక్ట్‌గా ఉండటం వలన నీళ్లకు ఇబ్బంది వచ్చిందని డైరెక్ట్ కనెక్షన్లు అంతా బంద్ చేసి బోర్ నుండి డైరెక్ట్‌గా ట్యాంకు వెల్లెలాగా చేయాలని వారు కోరారు. దీనికి సంబంధించిన అధికారులు,సర్పంచ్, వీఆర్వో, సెక్రటరీ లు చర్యలు తీసుకోవాలని బీసీ కాలనీ మహిళలు కోరుతున్నారు.

## బ్రాహ్మణపల్లి గ్రామసభలో 48 ఫిర్యాదులు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బ్రాహ్మణపల్లి సచివాలయంలో గురువారం జరిగిన భూ రీ సర్వే గ్రామ సభలో 48 ఫిర్యాదులు అందినట్లు రీ సర్వే డిప్యూటీ తహసిల్దారు కోమల తెలిపారు. భూ వ్యత్యాసాలకు సంబంధించి 17 ఫిర్యాదులు, జాయింట్ ఫీల్డ్ సిప్టింగ్‌కు సంబంధించి 30 ఫిర్యాదులు, పట్టాదారు పేరు కరెక్షన్ సంబంధించి ఒక ఫిర్యాదు అందినట్లు ఉపతహసిల్దారు తెలిపారు.

## కొండాపురంలో సాగుపై రైతులకు అవగాహన

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కాశీపురం, కొండాపురం పంచాయితీల లోనీ రైతులకు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా వ్యవసాయ సాగుపై మండల వ్యవసాయ అధికారిణి దీప అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ ఓ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ సాగులో ఎరువులు, నీటి యాజమాన్యం, కలుపు నివారణ పద్ధతులు, విత్తన శుద్ధి వల్ల కలుగు ప్రయోజనాలు, భూసార పరీక్షలు, సేంద్రియ వ్యవసాయ విధానం గుర్చి రైతులకు వివరించారు. పాడి రైతులకు సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గుర్చి పశువర్ధక సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కోడివాక రాంబాబు, రైతులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే చొరవతో ఆర్టీసీ డిపోకు పూర్వ వైభవం

- త్వరలో ప్రారంభం కానున్న తొమ్మిది సర్వీసులు
- ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యేను అభినందించిన పీపీఎస్ నాయకులు



**పలమనేరు, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డి... ఆమేరకు గత ప్రభుత్వ హయాంలో పలమనేరు ఆర్టీసీ డిపో పరిధిలో పలు బస్సు సర్వీసులు ఇతర డిపోలకు తరలిపోయాయి. దీంతో ఇక్కడి డిపో పూర్వభవానికి కృషి చేస్తానని గతంలో ఆయన హామీ ఇచ్చారు. అందులో భాగంగా గురువారం 7 నూతన బస్సు సర్వీసులను ఆయన ప్రారంభించారు. అందులో 4 పల్లె వెలుగు 3 ఎక్స్ప్రెస్ సర్వీసులను ఆయన ప్రారంభించారు. భవిష్యత్ లో మరో తొమ్మిది సర్వీసులు డిపోకు రానున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఒక వెలుగు వెలిగిన పలమనేరు ఆర్టీసీ డిపోను తిరిగి అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో ఈ డిపోను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో సకాలంలో బస్సులు లేక ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సర్వీసుల పునరుద్ధరణతో విద్యార్థులకు ఉద్యోగస్తులకు వెసులుబాటుగా ఉంటుందని కాబట్టి ఆటోలలో ప్రయాణం కంటే ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమైనదని సంస్థ మనందరిదిగా భావించి ఆర్టీసీలోనే ప్రయాణించాలని కోరారు. నూతన బస్సు సర్వీసుల ఏర్పాటుకు అతి తక్కువ వ్యవధిలో చొరవ చూపి మాట నిలబెట్టుకున్నందుకు పలమనేరు పరిరక్షణ సమితి నాయకులు ఎమ్మెల్యేను సన్మానించి అభినందించారు. తదనంతరం నూతన సర్వీసులో స్థానిక నేతలతో కలిసి ఆయన కొంత దూరం ప్రయాణించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిపో మేనేజర్ స్వామి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్. వి.బాలాజీ, పట్టణ నాయకులు ఆర్ బి సి కుట్టి, గిరిబాబు, నాగరాజు, ఖాజా,శ్రీధర్,చిన్ని, కిరణ్, బీఆర్సి కుమార్,సుబ్బు, శీనుభాస్కర్ యాదవ్, మురళీకృష్ణ, వెంకటరమణ, మురళి, చాంద్ బాషా, రూరల్ నాయకులు నాగరాజు రెడ్డి, సెల్వరాజ్, వెంకటరత్నం, రెడ్డప్ప, రామ్మూర్తి, జనసేన నాయకులు అరుణ్ లతో పాటు పలమనేరు పి పి ఎస్ నాయకులు సుబ్రహ్మణ్యం పిల్లై, నరసింహులు నారాయణ, దేవా, దొర స్వామి, శ్రీపురం సీతారామయ్య, దవనముని, తదితరులు పాల్గొన్నారు.



## మస్టర్ పాయింట్లలో ధర్నాను జయప్రదం చేయండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సి.ఐ.టి.యు (అనుబంధం) ఆధ్వర్యంలో గురువారం పారిశుద్ధ్య కార్మికులకు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గతంలో 17 రోజులు సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, 10 ఏళ్ల సర్వీస్ ఉంటే 75 వేల రూపాయలు, ఆపై ఒక్కొక్కరికి ఏడాదికి రెండు వేలు రూపాయలు చెల్లింపు, ప్రమాద మృతులకు ఏడు లక్షల రూపాయలు దహన సంస్కారాలకు 20 వేల రూపాయలు చెల్లింపు క్లాప్ డ్రైవర్లకు చట్టబద్ధంగా జీతాలు సెలవులు అమలు మొదలైన హామీలకు నేటికీ కూటమి ప్రభుత్వం జీవోలు ఇవ్వకపోవడంపై ఆరోపించారు. ఈనెల 25న అన్ని మస్టర్ పాయింట్లు వద్ద కార్మికులు ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా నాయకులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపి. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు (అనుబంధం) తిరుపతి జిల్లా కార్యదర్శి బి.గోపీనాథ్ పట్టణ కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి చంగనపల్లి రాజేష్, గూడూరు సిఐటియు పట్టణ నాయకులు జోగి.శివకుమార్, పి.శ్రీనివాసులు బివి.రమణయ్య, ఎస్.సురేష్, అడపాల ప్రసాద్, గూడూరు పట్టణ మున్సిపల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన సీఆర్ రాజన్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండలంలోని టీవీఎన్ ఆర్ పురం టీడీపీ ఎంపిటిసి జగన్నాథ రాజు అకాల మరణం చెందడంతో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు సి.ఆర్ రాజన్ అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా పార్టీ కార్యదర్శి పాలసముద్రం మాజీ ఎంపీపీ ఇందిరమ్మ నాయకులతో కలిసి టీవీఎన్ఆర్ పురం గ్రామంలో జగన్నాథరాజు భౌతికాయాన్ని సందర్శించి గౌరవ సూచకంగా జగన్నాథ రాజు భౌతిక కాయం పైన తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మట్టి ఖర్చులకు రూ.5వేలు అందించి మీ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. వారి కుటుంబ వివరాలను జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజవర్గ ఎమ్మెల్యే, ఎంపీ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు బిసి సెల్ కార్యదర్శి టీ కే హరిబాబు,మండల తెలుగు యువత అధ్యక్షులు రమేష్, జీడి నెల్లూరు నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు వెంకటేష్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె పండుగ కార్యక్రమాలు

-పార్టీలోకి కొత్త వారిని చేర్చుకున్న పాతవారికి ప్రాధాన్య తగ్గించేది లేదు : ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

**వాకాడు మేజర్‌న్యూస్:** మండలంలోని వాకాడు, ముట్టెంబాక, దుగరాజ పట్నం గ్రామాల్లో గురువారం పల్లె పండుగ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పల్లె పండగ కార్యక్రమంలోని భాగంగా పలు గ్రామాలలో సిసి రోడ్లకు పూజా కార్యక్రమాలు చేపట్టి, శిలాఫలం కు శంకుస్థాపన చేశారు. వాకాడులోని టెంకాయ తోపు నందు ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ పార్టీలో కొత్త వారిని చేర్చుకున్న పాతవారికి ప్రాధాన్యత తగ్గేది లేదన్నారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు రానున్నాయని అందువల్ల స్థానిక సంస్థల్లో విజయం పొందేందుకు కొత్త వారిని కూడా చేర్చుకోవడం జరుగుతుందన్నారు. వాకాడు లో పెద్దాయన మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి పై నాకు గౌరవం ఉండడంతో ఆయన పేరు మీద పక్కా గృహాల కాలనీ మంజూరు చేశానన్నారు. ఈ ప్రాంతంలో జల జీవన మిషన్లో భారీగా అవకతవకలు జరిగాయని విచారణ జరిపిస్తానని ప్రకటించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెలుగులో వివో ఏ లను కొత్తగా ప్రవేశపెట్టింది ఆయనేనని, గత ప్రభుత్వంలో ఇంటింటికి తిరిగి రాజకీయాలు చేశారని అయినా సరే మిమ్మల్ని తొలగించడం లేదని, మరొకసారి పొరపాట్లు చేయొద్దని హెచ్చరించారు. వివో ఎ లతో పాటు సీసీలు ను కూడా పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించి, తీరు మార్చుకోకపోతే మిమ్మల్ని ఎవరు కాపాడలేరు ప్రభుత్వం మారిందన్న విషయం గ్రహించాలని ఎమ్మెల్యే ఘాటుగా హెచ్చరించారు. అధిష్టానం మేరకు పార్టీలోకి కొత్తగా వచ్చేవారు పాతవారితో కలిసి ఉండాలని, పెత్తనం కోసం రాకూడదని ఆయా పంచాయతీలో పాతవారితో కొత్తవారు కలిసి పని చేయాల్సిందేనని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీలోకి సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి రాకతో,అదేవిధంగా మండలంలోని మరి కొంతమంది నాయకులు రావడంతో మెజార్టీని తగ్గించారాన్ని నాయకులను ఆయన అభినందించారు. నా గెలుపుకు పేదవాలే వేసిన ఓట్లు ద్వారానే గెలిచాను అన్నారు. అంతరం ఎమ్మెల్యే కుమార్‌కి కేన్ తో గజమాల తో పాటు,భారీ స్థాయిలో సునీల్ కుమార్ కి పూలమాలలు వేసి, శాలువా కప్పి, అడుగడుగునా మహిళలు నీరాజనాలతో, హారతులతో పలికారు, వేద పండితులు మధ్య బాణ సంచాలతో మారుమోగించింది. ఈ సమావేశంలో టిడిపి కన్వీనర్ మధు రెడ్డి,టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, ప్రసాద్ రెడ్డి, ఉచ్చూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, కృష్ణమూర్తి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, జైపాల్, అన్నమేటి చంద్రయ్య, తాసిల్దార్ రామయ్య, ఎంపీడీవో అన్నపూర్ణ రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల దాహార్తి తీర్చిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు

**ఎంపీ నిధులతో బోరు వేయించిన దగ్గుమళ్ళ ప్రసాదరావు**
**టీడీపీ నేత శ్రీధర్ యాదవ్**



**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తూగుండ్రం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తన ఎంపీ నిధులతో బోరు వేయించి విద్యార్థుల దాహార్తిని తీర్చారని టిడిపి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కృష్ణమ నాయుడు, టిడిపి జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ తెలిపారు. ఎంపీ నిధులతో మంజూరైన బోరు వెల్‌ను గురువారం తూగుండ్రం పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీధర్ యాదవ్, చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి, పాతపాల్యం పంచాయతీ సర్పంచ్ కృష్ణమ నాయుడు, నియోజవర్గ ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి నియాజ్ అలీ, పార్లమెంట్ టీఎన్ టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం, మాజీ తూగుండ్రం పీహెచ్సీ చైర్మన్ నరసింహ నాయుడు, జిల్లా క్రిస్టియన్‌సెల్ కార్యదర్శి శాంత్‌కుమార్, తూగుండ్రం జడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ కే.సుధాకర్, తూ గుండ్రం ఇంచార్జ్ హెచ్‌ఎం రాజేంద్ర నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, నీరజాక్షు రెడ్డి, సంపత్, మండల మాజీ వాణిజ్య విభాగ అధ్యక్షుడు శ్రీనివాసులు శెట్టి,టిడిపి నాయకులు కంద్రిగ శంకర్, రాఘవేంద్ర, దాసరపల్లి శంకర్, ముత్తు,కమల్, కుట్టి, మహమ్మద్ అలీ, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ యువరాజ్‌ల తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అని కొనియాడారు. తూ గుండ్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యను చిత్తూరు ఎంపీ ప్రసాదరావు దృష్టికి తీసుకు వెళ్ళగానే ఆయన తక్షణమే స్పందించి, తన ఎంపీ నిధుల నుంచి 5 లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. మంజూరైన నిధులతో ప్రభుత్వ పాఠశాలలో బోర్వెల్ వేయించడం జరిగిందని వారు తెలియజేశారు. దీంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దీర్ఘకాలికంగా ఉన్న తాగినటి సమస్యకు చిత్తూరు ఎంపీ ప్రసాదరావు చొరవతో పరిష్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల విన్నపాన్ని మన్నించి, విద్యార్థుల దాహార్తిని తీర్చిన చిత్తూరు ఎంపీకి తాము జీడీ నెల్లూరు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని శ్రీధర్ యాదవ్ తెలిపారు.

# విద్యుత్ షాక్ తగిలి చిరుత మృతి : డీఎఫ్ఓ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తాళ్ల మడుగులో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన చిరుత పులి అవశేషాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎఫ్ఓ భరణి తెలిపారు. గురువారం సాయంత్రం వెస్ట్ ఫారెస్ట్ ఎఫ్ఆర్ఓ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎఫ్ఓ భరణి మాట్లాడుతూ ఈనెల 20న చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలం తాళ్లమడుగు గ్రామంలో వెలుతురు చేను వద్ద అటవీ ప్రాంతంలో చిరుత పులి విద్యుత్ షాక్ కుగురై మృతి చెందిందన్నారు. దీనికి సంబంధించి పోలీసుల సహకారంతో దర్యాప్తు చేయగా వేటగాళ్లు వన్యప్రాణులను చంపడానికి పొలం వద్ద విద్యుత్ తీగలను అమర్చినట్లు గుర్తించామన్నారు. దర్యాప్తులో భాగంగా ఐదు మంది నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టామని వారి వద్ద నుంచి చిరుత పులి అవశేషాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. త్వరలోనే నిందితులను జడ్జి ముందు ప్రవేశపెడతామని తెలిపారు. ఎవరైనా వన్య ప్రాణులను చంపడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పదన్నారు. రైతులు వారి పొలాల వద్ద ఎవరైనా అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి ఉంటే పోలీసులకు లేదా అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.



# జిల్లా విద్యాశాఖ అధికారిగా కెవిఎన్.కుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారిగా కెవిఎన్.కుమార్ నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారిగా కెవిఎన్. కుమార్‌ను నియమించింది. ఈ మేరకు ఆయన త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు.



# అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనివ్వండి

**మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రాదాన్యత నిచ్చి త్వరగా పనులు పూర్తి చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్ అధికారులతో గురువారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజాఉపయోగకరమైన పనులు చేయాలని అన్నారు. ముందస్తుగా నగరంలో డ్రైన్‌లలో చెత్త, మురుగు తొలగించడం వలన ఎక్కడా నీరు నిలవకుండా వెళ్ళాయన్నారు. అలాగ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే మురుగుకాలువల మరమ్మతులు, సీసీ రోడ్లు ఏర్పాటు ఏర్పాటు చేయాలని అన్నారు. పారిశుద్ధ్యం కూడా మీరు చొరవచూపి ఆరోగ్య శాఖ అధికారులతో కలసి పని చేయాలని అన్నారు. నగరంలో అభివృద్ధి పనులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, డిఈలు రాజు, మహేష్, మధుబాబు, లలిత, రమణ ఉన్నారు.

# చిత్తూరు డీఈఓగా వరలక్ష్మి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారిగా బి.వరలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు అనంతపురం డీఈఓగా పనిచేస్తున్న వరలక్ష్మి తాజాగా చిత్తూరుకు బదిలీ అయ్యారు. కాగా ఇది వరకు చిత్తూరు డీఈఓగా పనిచేస్తున్న సి.దేవరాజులు అనంతపురం డీఈఓగా బదిలీ అయ్యారు.



# పల్లె పండుగను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే పులివర్తి నాని**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** పల్లె పండుగ కార్యక్రమంలో చంద్రగిరి మండలం మొత్తం రెండు కోట్ల పదిలక్షల ఎన్ఆర్‌జిఎస్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. చంద్రగిరి, రాయలపురం, చిన్న రామాపురం పంచాయతీలలో పల్లెపండుగ కార్యక్ర మంలో ఎమ్మెల్యే పులివర్తినాని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గత ఎన్నికల సమయంలో నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలలో దీర్ఘకాలిక సమస్యలు మురుగు కాలువలు, తాగునీటి సమస్య అని గత ప్రభుత్వంలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందన లేదనీ, ప్రజా సమస్యలు అలాగే ఉన్నాయనీ పంచాయతీ ప్రజలు పులివర్తి నాని దృష్టికి తెచ్చారు. ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ పంచాయతీల్లోని ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి వచ్చిన నాలుగు నెలల్లోనే మొదటగా దీర్ఘకాలిక సమస్యలు తీరుస్తున్నారన్నారు. అందులో భాగంగానే రాయలపురం, చంద్రగిరి, చిన్నరామాపురం పంచాయతీలలో రూ.2.10 కోట్లతో స్థానికంగా ఉన్న సమస్యలు తీర్చడానికి పూనుకున్నామన్నారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్ నిధులతో సుమారు రూ.16.59కోట్లతో మురుగు కాలువ నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. కొన్ని పంచాయతీలలో ఇంకా దీర్ఘకాలిక సమస్యలు ఉన్నాయనీ వాటికి కూడా వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అని భావించి ఈ కార్యక్రమానికి నాంది పలికినట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. గ్రామపంచాయతీలు తెలుగుదేశం హయాంలోనే అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఈ పథకాల అమలకు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ దృక్పథంతో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం చేసి వారికి అన్ని రకాలుగా అందుబాటులో ఉండేదే కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.






## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని
కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు,
4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం,
4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 6301107116



## అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన నేతలకు అభినందన

**- రాష్ట్ర సెక్రటరీ కోలా ఆనంద్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో బీజేపీ సభ్యత్వ నమోదు శరవేగంగా జరుగుతూ శ్రీకాళహస్తి అసెంబ్లీ రాష్ట్రంలో తృతీయ స్థానాన్ని సాధించడంతో నాయకులును కోలా ఆనంద్ అభినందిస్తూ అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ నాయకులు. కార్యకర్తలు కష్టంతో శ్రీకాళహస్తిలో బీజేపీ సభ్యత్వాలు అత్యధికంగా 45 వేలకు పైగా ఇప్పటి వరకు చేశామని. మిగిలిన నాలుగు రోజుల్లో 50 వేలు మైలు రాయి దాటి శ్రీకాళహస్తి అసెంబ్లీ రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించేలా కృషి చేద్దామని అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. ఒక్కొక కార్యకర్త నైపుణ్యంతో 100 పైబడిన సభ్యత్వాలు నమోదు చేసిన నేతలను రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు చంద్రప్ప ఈ సందర్భంగా ప్రత్యేకంగా వారిని అభినందించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో సుమారుగా మూడు వందల పైచిలుకు బీజేపీ కార్యకర్తలను బలమైన నాయకులుగా తయారుకి రూపకల్పన చేస్తున్నమని కార్యకర్తలకు తెలియజేసారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చంద్రప్ప మాట్లాడుతూ శ్రీకాళహస్తి డైనమిక్ లీడర్ కోలా ఆనంద్ కృషి వలన తిరుపతి జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అందుకు కృషి చేసిన రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ ని, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి ఇరువురిని దుశ్శాలువులతో జిల్లా అధ్యక్షులు చంద్రప్ప ఘనంగా సన్మానించారు. అదేవిధంగా 100 పైబడి సభ్యత్వాలు నమోదుని పూర్తి చేసిన బిజెపి నేతలను. కార్యకర్తలను కోలా ఆనంద్. చంద్రప్ప కలసి అభినందిస్తూ మీరందరికి వివిధ పదవి భాధ్యతలు కల్పించి అసెంబ్లీలో మూడువందల పైబడి నాయకులుగా తయారు చేసే బాధ్యతను తను స్వీకరిస్తానని కోలా ఆనంద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక బకాసురులు చేతిలో ఇద్దరు ప్రాణాలు బలి

## - వైసీపీ నేత అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామానికి చెందిన సాధారణ రైతు రాజేంద్ర ఐదు సంవత్సరాలు కుమారుడు చైతన్య ఇసుక ట్రాక్టర్ గుద్ది ఇరువురు మరణించరు పార్థివ దేహానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ వైకాపా తరపున అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఒక ఆధ్యాత్మిక క్షేత్రం ఇప్పుడు శ్రీకాళహస్తిలో ఇసుక బకాసుల ఎక్కువమంది అయిపోయినారు 15 సంవత్సరాలు పుట్టి కాకుండానే ఇసుక ట్రాక్టర్లను డ్రైవింగ్ చేస్తున్నారు అటువంటి పరిస్థితి ఏర్పడింది డ్రైవింగ్ చేసే వ్యక్తికి ఇటువంటి డ్రైవింగ్ లైసెన్స్ లు కూడా ఉండటం లేదు అంతకుమించి వారికి వయసు కూడా ఉండడం లేదు ఎవడు పడితే వారు విచ్చలవిడిగా టైము కానీ టైంలో డ్రైవింగ్ చేస్తున్న అందువల్ల తండ్రి కొడుకులు ఈరోజు అకాల మరణం చెందినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీకాళహస్తి పైన ప్రత్యేక దృష్టి తెలియజేశారు. ఈ శ్రీకాళహస్తిలో ఇసుక బకాసు దాడుల్లో ఒక తొట్టంబేడు మండలంలో 6 మంది మరణించారు భౌతిక దాడులు ప్రతినిత్యం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా నిన్నటి దినం వైయస్సార్సీపి 16 వవార్డు ఇన్చార్జ్ ఫాజల్ పైన పదిమందితో దాడి చేయాలని చూశారు. రెండు రోజులు క్రితం మిత్రుడు 21 రోజు ఐ సి ఓ చికిత్స పొంది హాస్పటల్ నుంచి డిస్టజ్ వ్యక్తి పైన దాడి జరగడం జరిగింది. ఇసుక విషయంలో విచ్చలవిడిగా జరుగుతుంది. అదేవిధంగా ఇసుకను తరలించేందుకు టైం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్ధరాత్రిలో ఇసుకను తరలించిన దానివల సాధారణ రైతు రాజేంద్ర అతని కుమారుడు ఐదు సంవత్సరాలు చైతన్యను బలి తీసుకున్నారు ఆ కుటుంబం ఎంతగానో అల్లాడిపోతోంది. ఆ కుటుంబానికి పెద్ద దిక్కు అయినా చనిపోవడంతో కుటుంబ రోడ్డును పాల్పడినని తెలిపారు. ఈ యొక్క విషయంలో జిల్లా ఎస్పీ శ్రీకాళహస్తిలో ఇసుకపోయిన స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాల్సిందిగా మీడియా తరఫున కోరుకుంటున్నాను తెలియజేశారు. అదేవిధంగా పోలీసు అధికారులకు చలనం లేకుండా పోయిందని అన్నారు. ఇటువంటి వ్యవస్థను ఉండకూడదని తెలియజేశారు. ఆ కుటుంబానికి వైకాపా తరఫున అండగా నిలుస్తామని తెలియజేశారు. వైసిపి నేత ఉన్నం వాసు నాయుడు మాట్లాడుతూ తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామానికి చెందిన సాధారణ రైతు రాజేంద్ర ఐదు సంవత్సరాలు కుమారుడు చైతన్య ఇసుక ట్రాక్టర్ గుద్ది ఇరువురు చనిపోవడం కారణమైన టాక్టర్ యజమాని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మృతి చెందిన కుటుంబ సభ్యులకి 50 లక్షలు రూపాయలు నష్టపరిహారం మరియు ఉద్యోగం ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు. వామపక్షాలు సిపిఐ పార్టీ నాయకులు గురవయ్య. సిపిఎం పుల్లయ్య మాట్లాడుతూ స్వర్ణ ముఖి నదిలో ఇసుక చెన్నైకి తరలిపోతోంది స్థానికులకు ఇసుక దొరకాలంటే కష్టంగా ఉంది. స్థానిక భవన నిర్మాణ కార్మికులు ఇసుక కొరతతో పని లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు నెలలుగా ఇసుక బయటకు తరలిపోతుంటే స్థానిక ఎమ్మెల్యే గాని అధికారులు గాని పోలీసులు గాని స్పందించడం లేదు. ఈరోజు చివరానికి చెందిన ఓ పేద కుటుంబంలో తండ్రి కొడుకు చనిపోయారు. ఆ కుటుంబానికి ఆధారంగా ఉన్న ఒకే ఒక్క పెద్ద కంచి రాజేంద్ర అతని చనిపోతే ఆ కుటుంబం ఏమవుకోవాలా ముగ్గురు బిడ్డలను పెట్టుకొని ఆ తల్లి ఎలా బతకాలి మేము సిపిఐ తరఫున డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇసుక అక్రమ రవాణాలో భాగంగా వారు చనిపోయారు కాబట్టి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేసియస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దీనిపైన వెంటనే ఎమ్మెల్యే, ఆర్డీఓ, ఎస్పీ స్పందించాలని కోరుతున్నాం, లేని పక్షంలో మా పార్టీ తరపున అన్ని పార్టీలని అన్ని ప్రాంతాలు వారిని కలుపుకుని భారీ ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండలం ఇంచార్జ్ ఉన్నం వాసు నాయుడు. సిపిఐ పార్టీ నాయకులు గురవయ్య. గోపి. సిపిఎం నాయకులు పుల్లయ్య. రమణ. వైయస్సార్సీపీ నాయకులు బియ్యపు ఆకాష్ రెడ్డి. సాధన మున్నా రాయల్. శ్రీవారి సురేష్. ఫజల్. సిపిఎం సిపిఐ. వామపక్ష నాయకులు. వైయస్సార్సీపీ






# రుయా హాస్పటల్‌లో నెలకొన్న సమస్యలం తక్షణమే పరిష్కారం చేయాలి

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** రాయలసీమకే తలమానికమైన తిరుపతి రుయా హాస్పిటల్‌లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, ఎమ్ టి కృష్ణ బాబు ఐఏఎస్ రుయా హాస్పిటల్ సందర్శనలో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో రుయా హాస్పిటల్ లో నెలకొన్న సమస్యల పరిష్కారం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ మాట్లాడుతూ రాయలసీమకే తలమాణికమైన తిరుపతి రుయా హాస్పిటల్ అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉందని, ఇక్కడ సరైన వైద్యం అందక హాస్పి టల్ కు వచ్చే పేషెంట్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కొంతమంది పేద మధ్యతరగతి ప్రజలు ఆస్తులను కూడా అమ్ముకొని బెంగళూరు ,చెన్నై ,వేలూరు ప్రాంతాలకు వెళ్లి ఆరోగ్యం కోసం వేల రూపాయలు ఖర్చు చేసుకుంటారని, రుయా హాస్పిటల్ కు ప్రతిరోజు 2000 పైగా ఓపీలు వస్తున్న ఇక్కడ సరైన వసతులు ,డాక్టర్స్, నర్సులు, సంబంధిత సిబ్బంది లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. హాస్పటల్లో ఎమర్జెన్సీ వార్డులో ఒక్కొక్క బెడ్ పై ఇద్దరు ముగ్గురు పేషెంట్లకు పండుకోబెట్టి వైద్యం చేస్తున్నారని, తక్షణమే ఎమర్జెన్సీ వార్డు కొరకు ప్రత్యేక బిల్డింగ్ ఏర్పాటు చేసి అత్యధిక బెడ్లు కేటాయించి పూర్తిస్థాయిలో ఇద్దరు ప్రొఫెసర్ల ను అసిస్టెంట్ ప్రొఫెసర్ ను నియమించాలని అన్నారు. రోగులకు అనుగుణంగా ఎమ్మారై స్కాన్, సిటీ స్కాన్, ఎక్రే , ల్యాబ్స్ ను పెంచాలని, మందులు కొరతతో పేషెంట్లు అనేక ఇబ్బందులు పడుతూ కొన్ని రకాల మందులు వేల రూపాయలు ఖర్చుపెట్టి ప్రైవేట్ మెడికల్ స్టోర్ లో కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందని తక్షణమే అన్ని రకాల మందులను ఏర్పాటు చేయాలని కోరారు. చిన్నపిల్లల వార్డులో ఓపీలు ఇవ్వకపోవడం వల్ల అర్థ రాత్రిలో వచ్చే ఎమర్జెన్సీ పేషెంట్లు అనేక ఇబ్బందులు గురవుతున్నారని కావున తక్షణమే చిన్నపిల్లల వార్డులో నే 24 గంటలు ఓపీలు, ఐపీలు మంజూరు చేయాలని అన్నారు. హాస్పటల్లో స్ట్రక్చర్స్ ,వీల్ చైర్స్ లేనందువలన పేషెంట్లు సహాయకులు డోలు కట్టుకొని ఎత్తుకొని పోయే పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే స్ట్రక్చర్స్ ,వీల్ చైర్స్ కొత్తవి మంజూరు చేయాలని కోరారు. కొన్ని వార్డులో బిల్డింగ్స్ పాడైపోవడంతో వర్షం పడినప్పుడు పేషెంట్లు తడుస్తూ పైకప్పులు రోగుల మీద పడే పరిస్థితి ఏర్పడిందని, పాడైపోయిన మంచాలు మీద పేషెంట్లు పండుకోపెట్టడంతో రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే పాడైపోయిన బిల్డింగ్స్ ను రిపేర్ చేయించాలని, మంచాలు ,బెడ్స్ మంజూరు చేయాలని కోరారు. రుయా హాస్పిటల్ లో పారిశుద్ధ్య కార్మికులని, సెక్యూరిటీ గార్డ్స్ ని, ఎంఎన్ఓ, ఎఫ్ఎంఓ లను పెంచి వారికి సరైన జీతాలు మంజూరు చేయాలని అన్నారు. హాస్పి టల్లో పాడైపోయిన రోడ్లను నిర్మాణం చేయాలని, 24 గంటలు హాస్పటల్లో హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రుయా హాస్పిటల్ చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేసి పేషెంట్లు వెళ్ళిపోకుండా చూడాలని కోరారు. ఈ సమస్యలపై ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణ బాబు ఐఏఎస్ స్పందిస్తూ ఇక్కడ జరుగుతున్న విషయాలు అన్ని నా దృష్టికి వచ్చాయని, మీరు తెలిపిన సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి, ఎఎన్ శివ, కేవైరాజా, కే పద్మాపు రెడ్డి, ఎన్ మంజుల, విజయ, ప్రమీలమ్మ ,అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ నేతలు ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తి తో శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం 15వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్. ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్. దినేష్. పేట చిరంజీవి. మనీ. కత్తి మని. మహేంద్ర. శ్రీనివాసులు. సాయి. ముని చంద్ర. వీర మహిళలు. జయంతి. పేట శారద. నారాయణ. గాయత్రి తదితరులు పాల్గొన్నారు.




## సాగు నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా లోని సాగు నీటి సంఘాల ఎన్నికల కోరకు జిల్లా కలెక్టర్, తిరుపతి వారు నోటిఫికేషన్ మరియు గెజిట్ నం.135/2024 తేదీ 21-10-24 న ఇవ్వటం జరిగిందని Roc:D 3/1836/2024 తేదీ:21-10-24 ద్వారా నీటిపారుదల మరియు రెవెన్యూ అధికారుల ను అధీకృత అధికారులు గా నియమించడం జరిగినదని తడుపరి సాగు నీటి సంఘాల ఎన్నికల కొరకు ఓటర్ల జాబితా తాయారు చేయమని నీటిపారుదల మరియు రెవెన్యూ అధికారుల ను ఆదేశించటం జరిగింది. తేదీ 31-10-24 న ఓటరు జాబితా సంబంధిత గ్రామ పంచాయతీలలో ప్రతి చెరువుకు వేరు వేరు ప్రదర్శించబడుతుంది. ఓటరు జాబితాపై అభ్యంతరాలు 01-11-24న స్వీకరించబడతాయని తిరుపతి జిల్లా లోని 34 మండలాలలోని 631 చెరువులకు నవంబర్ 21 నుండి 23 తేది వరకు ఎన్నికలు నిర్వహించ బడతాయి. ఆసాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు,T.C సభ్యులను ఏకాభిప్రాయం ద్వారా ఎన్నుకోబడతారని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటలో తెలిపారు.



## విద్యార్థులకు ముగిసిన శిక్షణ తరగతులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ద్వారా గత రెండు వారాలుగా దూర విద్యా కేంద్ర విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు గురువారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా దురవిద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొ.సి.రంగనాథన్ మాట్లాడుతూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లో సంస్కృతాన్ని అధ్యయనం చేస్తున్న యూజీపిజి విద్యార్థులకు అధ్యాపకులు ప్రతిరోజు ఉదయం 8 నుంచి సాయంత్రం 7:30 గంటల వరకు ప్రశిక్షణ తరగతులు నివసిస్తున్నారని తెలిపారు. ఈ తరగతుల ద్వారా విద్యార్థులు ఆయా శాస్త్రాల్లో ఉన్న అంశాలను వ్యాకరణ-జ్యోతిష-పురాణ సాహిత్య తదితర వాటిని తెలుసుకొని వారి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన విద్యార్థులు గత రెండు వారాలుగా అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులచే ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డి.డి.ఇ డిప్యూటీ డైరెక్టర్ డా.భరత్ భూషణ్ రథ్, అధ్యాపకులు, శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు విత్తనాలు పంపిణి

**సూళ్లూరుపేట మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో గురువారం రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. ఎన్. విజయశ్రీ' పాల్గొన్నారు. అనంతరం రైతులకు ఆమె చేతుల మీదుగా రైతులకు ' విత్తనాలు. పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సూళ్లూరుపేట నియోజక వర్గంలో రైతులు నష్టపోయారని అన్నారు . రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 243 రూపాయలకే పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధఖర్ రెడ్డి 'సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్ ' మండల పార్టి అధ్యక్షులు కొక్కు శంకరయ్య' కిషోర్ 'వి రమేష్ ' అలవల శ్రీనివాసులు ' సుదాకర్ రెడ్డి 'సతీష్. తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.




# ముక్కు పచ్చలారని పసిబిడ్డ ప్రాణం బలి..

### ఈ కుటుంబాన్ని ఆదుకునే నాధుడు ఎవ్వరు??

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజక వర్గంలో ఇసుక మాఫియా అతివేగంతో రెచ్చి పోతుంది. దీని ఫలితంగా ముందు. వెనక వాహనదారులకు ప్రజలకు. వారి కుటుంబ సభ్యులకు విఘాతం కలిగిస్తున్నారు. మానవత వాదులారా ఈ పాపం ఎవ్వరిది. ముక్కుపచ్చలారని పసిబిడ్డ చేసిన పాపం ఏంటి. ఇసక మాఫియా వలన ఇంకెంత మంది బలి కావాలి అని శ్రీకాళహస్తి నియోజకవర్గం మేధావులు. ప్రజలు అన్వేషణ చేస్తున్నారు. చని పోయిన బాధిత కుటుంబాలకు భరోసా ఎవ్వరు ఇస్తారు. పసి పిల్లలు ప్రాణాలు తీస్తున్న ఇసుక మాఫియా దొంగలను ఎవరు శిక్షిస్తారు. మనం పాకిస్తాన్లో ఉన్నామొ. ఆఫ్ఘనిస్తాన్ లో ఉన్నామా. శ్రీకాళహస్తిలో ఉన్నామా. శ్రీకాళహస్తీశ్వర రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా శ్రీకాళహస్తిలో జరుగుతున్నది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇసుక మాఫియా వలన 45 వేల ఎకరాలు రైతులు ఆయుకట్టకు ముప్పు వాటిల్లుతుంది. వాస్తవాలు పరిశీలించాలని తిరుపతి జిల్లా అధికా రులు. ప్రజా ప్రతినిధులు ను శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మితిమీరిన వేగంతో టాక్టర్లు. టిప్పర్లు. ఇసుక అక్రమ రవాణా వలన అభం శుభం తెలియని కుటుంబాలు భలేవుతున్నాయి. శిక్షించాల్సిన పోలీసులు. ప్రజా ప్రతినిధులు. జిల్లా యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ఇసుక మాఫియా. ఎర్ర మట్టి మాఫియా. బెట్టింగ్. ఆన్లైన్ గేమ్స్. మట్కా. జూదం. పేకాట వగైరాలు వలన కొన్ని కుటుంబాలు కనుమరుగవుతున్నాయి. అధికారులు ప్రజా ప్రతి నిధులు చెబితే కింద స్థాయి అధికారులు తలఊపి కాలయాపన చేస్తున్నారు. ఒకసారి తప్పు చేసిన వ్యక్తికి శిక్ష పడితే తప్పుడు పనులు చేసే వారు జాగ్రత్త పడి తప్పుడు పనులు చేయడం మానేస్తారు. అధికారులు తప్పిదాలు వలన చేసిన తప్పు మరలా చేస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామంలో ఒక కుటుంబం ఇసుక మాపయా వలన బలైపోయింది. కుటుంబాన్ని పోషించే సంరక్షణ కర్త చనిపోయాడు. ఆ కుటుంబాన్ని పోషించే వ్యక్తి లేరు. అతి వేగంతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులు శిక్షించే వారు లేక దర్జాగా తిరుగుతున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం మానవతావాదులు. ప్రజాప్రతినిధులు. వివిధ పార్టీలు రాజకీయ నాయకులు రాజకీయాలకు సంబంధం లేకుండా ఇసుక మాఫియాకు వలన బలైపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు మేధావులు కోరుతున్నారు.







# జిల్లా ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక

### - జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జె. వసంత వాణి




**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక చిత్తూరు నగరం స్థానిక సంతపేట నందు గల బృందావన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు గురువారం జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీలను నిర్వహించినట్లు జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జె. వసంత వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి, డైరెక్టర్ ప్రియ తేజ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. శైలజకుమారి మాట్లాడుతూ క్రీడాకారులు చదువుతోపాటు క్రీడలను సాధన చేయాలని తెలిపారు. మంచి నైపుణ్యం గల క్రీడ చదువులో కూడా రానిస్తారని తెలిపారు. ఎంపిక పోటీలలో జిల్లా నలుమూలల నుండి 84 మంది క్రీడాకారులు పాల్గొన్నారుని ఎం పికైన అండర్ 17 క్రీడాకారులు మూడు నవంబరు 3 తేదీ నుండి 5వ తారీఖు వరకు నందు నంద్యాల డి ఎస్ ఏ స్టేడియం నందు జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు అండర్ 14 సంవత్సరముల వయసు గలవారు నవంబరు 9,10 తేదీలలో డి.ఎస్.ఎ స్టేడియంనంద్యాల నందు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. అండర్ 17 సంవత్సరంలోపు ఎంపికైన జట్టు అనిల్, పురుషోత్తం, చెంచు రాముడు ఏపీఆర్జేసీ కాళహస్తి., దీక్షిత్ రెడ్డి, గారంపల్లి,భాను పూతలపట్టు. ఎంపికైన బాలికల జట్టు అండర్ 17, శాలిని తిరుపతి, మహిత, గేయని, కాళహస్తి .సుభాషిని మునగాల పాలెం, నిషిత పూతలపట్టు, ఎంపికైన బాలుర జట్టు 14. దినేష్, చందు, శ్రీకాళహస్తి. భవ్యష్, చంద్రగిరి,నవనీత్ సైనిక్ స్కూల్. హర్షిత్ బృందావన్ఎం, పికైన బాలికల జట్టు అండర్14,అక్షిత, జ్యోతి, రేఖ తిరుపతి. నీతుశ్రీ బృందావన్, దీప్తిమేఘన ముత్సువోలు. శ్రీకాళహస్తి ఎంపికయ్యారు.

# మరుదు పాండియర్ సోదరుల త్యాగనిరతిని స్మరించుకోవాలి

### రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బుల్లెట్ సురేష్

**చిత్తూరు కార్బన్ మేజర్‌న్యూస్:** మరుదు పాండియర్ సోదరుల త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని రాష్ట్ర మొదలియార్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ బుల్లెట్ సురేష్ తెలిపారు. గురువారం ఉదయం చిత్తూరు నగరంలోని గంగినేని చెరువు వద్ద మరుదు పాండియన్ సోదరుల 223 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో మరుదు సోదరుల విగ్రహాలు, చిత్రపటాలకు పూజలు చేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమిళ నాట జన్మించిన మరుదు పాండియర్ సోదరులు భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ నేపథ్యంలో బ్రిటిష్ వారిని ముప్పతిప్పలు పెట్టిన మరుదు సోదరులతో పాటు, వారి వారసులైన 538 మంది మగవారిని ఏకకాలంలో తెల్ల దొరలు ఉరి తీయడం బాధాకరమన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మరద సోదరులు, వారి వంశీకులను స్మరించుకోవడం మన కర్తవ్యం అన్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు కార్పొరేషన్ మేయర్ ఆముద, కార్పొరేటర్లు శ్రీకాంత్, కుట్టిరాయల్, మొదలియార్ సంఘం నేత బుల్లెట్ అప్పు, నాయకులు దాడి మున్నా, బుల్లెట్ సురేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

